


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 5 నవంబర్ 2025

పేజీలు 13





వీసీ, రిజిస్ట్రార్ పేషీలు వేదికగా ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఎర టైమ్ స్కేల్ ఉద్యోగులుగా గుర్తిస్తామంటూ 70 మందికి కుచ్చుటోపి లక్షలలో వసూళ్లు చేసి పేదల కడుపుకొట్టారంటూ ఉద్యోగుల ఆవేదన

## వెటర్నరీలో.. దోపిడీ ఘరానా!

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీలో సాక్షాత్తు వీసీ, రిజిస్ట్రార్ ఛాంబర్లు వేదికగా పీఏలు, అటెండర్లు కలెక్షన్ మాఫియాగా ఏర్పడి దోచుకుంటున్నారు. తోటి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను మభ్యపెట్టి టైమ్ స్కేల్ ఉద్యోగులుగా గుర్తిస్తామంటూ ఒక్కో వ్యక్తి వద్ద సుమారు రూ.30 వేల నుంచి రూ.50వేలకు పైగా వసూలు చేస్తూ దండుకుంటున్నారు. ఈ విషయం వర్సిటీ ఉన్నతాధికారులకు తెలిసినా పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎటూ పాలుపోని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

### ఔట్ సోర్సింగ్ సిబ్బందే టార్గెట్

వర్సిటీలోని సుమారు 70 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఆశచూపి కొందరు అధికారుల నగదు వసూళ్లకు పాల్పడుతున్నారు. వారిని టైమ్ స్కేల్ ఉద్యోగులుగా గుర్తిస్తామంటూ దందాకు తెర తీశారు. అందులో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా తయారు చేసి వారిని టైంస్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలంటూ కోర్టులో పిటిషన్ వేశారు. మిగతా 2లో..

## కార్పొరేట్‌కు దీటుగా వైద్యం అందజేయడానికి ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వం వైద్యం అందజేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ కేంద్ర ఆరోగ్య మిషన్ బృందం , జిల్లాలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య రంగంలో వివిధ అంశాలపై పవర్ పవర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కమిటీ బృందానికి వివరించారు. దేశ వ్యాప్తంగా జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాల అమలు, ఆరోగ్య వ్యవస్థల పనితీరు పరిశీలనకు కేంద్ర ఆరోగ్య-కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కామన్ రివ్యూ మిషన్ బృందం చిత్తూరు జిల్లాలో నవంబరు 3 నుంచి 7 వరకు, పర్యటిస్తారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ మంగళవారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆరోగ్య- మిగతా 2లో..




8లో

## వన్ హెల్త్ వీక్ 2025 బ్యానర్ ఆవిష్కరణ



## 21 కిలలోల గంజాయి స్వాధీనం

ఇద్దరు అరెస్టు..

2లో..



2లో

## గిరిజనుల సమస్యలపై సమావేశం

తిరుపతి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



## త్వరలోనే లబ్ధిదారులకు టిడ్కో గృహాలు

ఎమ్మెల్యే గురజాల

8లో..

# వెటర్నరీలో దోపిడీ షురూ..!

మొదటిపేజీ తరువాయి

ఈ ఆధారంలో ఒక్కో చిరు ఉద్యోగి నుంచి రూ.30 నుంచి రూ.30 వేల వరకు అక్రమంగా గుంజేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అవినీతి మయంగా వీసీ, రిజిస్ట్రార్ ఛాంబర్లు**

ఎస్వీ వెటర్నరీ వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ పేషీలో అటెండర్గా పనిచేస్తున్న బాలసుబ్రమణ్యం, గన్నవరంలో ఉన్న గోపీనాథ్ తో పాటు వీసీ పేషీలో పనిచేసే మరో ఉద్యోగి మాఫియాగా ఏర్పడి పేద తాత్కాలిక ఔట్సోర్సింగ్ ఉద్యోగు లను రోడ్డు పాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల ఔట్సోర్సింగ్ ఉద్యోగులను టైమ్ స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని కోర్టుకు విన్నవించామని ఇందుకుగాను ఒక్కో ఉద్యోగి రూ.30 నుంచి రూ.50వేలు చెల్లించాలని హుకుం జారీ చేశారు. దీంతో ఆశపడ్డ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అప్పులు చేసి, ఇంటిలోని తాళిబొట్టులను సైతం కుదవ పెట్టి సంబంధిత వ్యక్తులకు లంచాలు సమర్పించుకున్నారు.

**కలెక్షన్ మాఫియాపై చర్యలు తీసుకోవాలి**

ఇటీవల ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నుంచి లక్షల్లో లంచాలు వసూలు చేసి మభ్యపెట్టిన కలెక్షన్ మాఫియాపై అధి కారులు తక్షణం చర్యలు తీసుకోవాలని వర్సిటీ ఉద్యోగుల, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దీంతో పాటు వీసీ, రిజిస్ట్రార్ పేషీలో పనిచేస్తూ దందాలు కొనసాగిస్తున్న ఉద్యోగులను తక్షణం విధుల నుంచి తొలగించాలని లేని పక్షంలో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తామని, కొందరు పశువైద్య డాక్టర్లు, నాన్ టీచింగ్ పోస్టుల కోసం స్థానికుల వద్ద పెద్ద ఎత్తున నగదు వసూలు చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి, వీటిపై తక్షణం వర్సిటీ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండు చేస్తున్నారు.

**మరో వైపు శాస్వత ఉద్యోగాల కోసం ఒత్తిడి..**

వెటర్నరీ యూనివర్సిటీలో ఇటీవల ప్రభుత్వం శాశ్వత రిక్రూట్మెంట్ కోసం విడుదల చేసిన జీఓపై స్థానిక రాజకీయ నేతలతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు దృష్టి సారించినట్లు సమాచా రం. వెటర్నరీ వైద్యుల ఉద్యోగాలతో పాటు నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులపై కన్నేసినట్లు తెలుస్తోంది. తమ అనుచరులైన సుమారు 12 మందికి ప్రొఫెసర్ ఉద్యోగాలు ఇవ్వాలని ఇప్పటికే పలు పురు ఎమ్మెల్యేలు వర్సిటీ అధికారులను ఆదేశించి నట్లు తెలిసింది. అలాగే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వారి అనుచరులను సైతం పరిగణలోకి తీసు కోవాలని వీసీపై ఒత్తిడి ప్రారంభమైనట్లుగా సమా చారం. నాన్ టీచింగ్ ఉద్యోగులుగా తమ వారికి కొలువులు ఇవ్వాలని తిరుపతికి చెందిన కేబినెట్ హోదా కలిగిన వ్యక్తి, స్థానిక కూటమి నేత హుకుం జారీ చేసినట్లుగా తెలుస్తోంది. అలాగే రాష్ట్ర స్థాయి హోదాలో ఉన్న మరో నేత.. గత ఎన్నికల సమయంలో యువగళంలో ప్రధాన భూమిక పోషించిన సుమారు 15 మంది తన అనుచరులకు ఉద్యోగవకాశాలు కల్పించాలని కోరినట్లు విశ్వస నీయ సమాచారం.

**కోర్టును ఆశ్రయించనున్న అర్హులు**

వర్సిటీలో శాశ్వత ఉద్యోగాలతో పాటు కాం ట్రాక్ట్, ఔట్సోర్సింగ్ నియామకాలపై గన్నవరం. ప్రొద్దుటూరు, గరివిడి ప్రాంతాలకు చెందిన వెటర్నరీ కళాశాలల తాత్కాలిక ఉద్యోగులు కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే న్యాయవాదులతో చర్చలు జరి పుతున్నట్లు సమాచారం. దీంతో శాశ్వత నియామకాలపై అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. నియాకమాలపై కూటమి నేతలు తమ ఆధి పత్యాన్ని ప్రదర్శించేదుకు పావులు కదుపుతు న్నారు. కూటమి నేతల ఒత్తిడికి వర్సిటీ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఎవరి జాబి తాను పరిగణనలోకి తీసుకుంటే ఎవరి పోస్టుకు ముప్పు వస్తుందో అని ఆందోళన చెందుతు న్నట్లు తెలిసింది.

## 21 కిలోల గంజాయి స్వాధీనం

### ఇద్దరి అరెస్టు..

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని తల్వాయి పాడు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు వద్ద 21 కేజీల గంజాయి ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులకు చిక్కారు.వివరాల్లోకి వెళితే ఒరిస్సా ప్రాంతానికి చెందిన గోపీనాథ్ బిబార్, మిథున్ బిబార్ అనే ఇద్దరు వ్యక్తులు సోమవారం సాయంత్రం తల్వాయిపాడు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు వద్ద వారి దగ్గర అనుమానస్పదంగా ఉన్న 2 బ్యాగులను పరిశీలించగా ఆ రెండు బ్యాగులో 21 కేజీల గంజాయి ఉందని స్థానిక ఎస్సై కె నాగరాజు గుర్తించారు.ఇద్దరు వ్యక్తులకు అదుపులోకి తీసుకొని గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు.మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా నాయుడుపేట డి.ఎస్పీ చెంచుబాబు,నాయుడుపేట రూరల్ ఇన్స్పెక్టర్ సంఘమేశ్వర్ రావు ఆదేశాలు మేరకు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కె నాగరాజు తెలిపారు.

## గిరిజనుల సమస్యలపై సమావేశం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** కోట, వాకాడు, చిల్లకూరు, గూడూరు, డి.వి సత్రం లోని మండలాలకు సంబంధించిన గిరిజనుల సమస్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు గిరిజనుల సమస్యలపై తాసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చైల్డ్ లేబర్ అడ్వైజరీ బోర్డు మెంబర్ బషీర్ తో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కోట, వాకాడు, చిల్లకూరు,గూడూరు, డి.వి సత్రంలోని మండలాలకు సంబంధించిన గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గిరిజనులకు జీవనోపాధి, తాగునీరు సమస్యలు, పక్కా ఇండ్లు, ఇంటి స్థలాలు, భూమి సమస్యలు, అటవీ హక్కుల కింద ఇచ్చే పట్టాలు, అంగన్వాడి భవనాలు నిర్మాణం, పాఠశాలలకు ప్రహరీ గోడలు, రోడ్డు నిర్మాణం సంబంధించిన సమస్యలు, రోడ్ల మరమ్మతులు, గ్రంథాలయాలు మొదలైన సమస్యలపై గిరిజనులు ఇచ్చిన అర్జీలపై నిశితంగా పరిశీలించి వెనువెంటనే పరిష్కారం చూపాలని సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రవి నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, మెప్మా పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా మైన్స్ అధికారి బాలాజీ నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజా సోము, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే కుటుంబ భవిష్యత్తుకు బంగారు బాటలు..

### శ్రీ భారత్ ట్రస్ట్ చైర్మన్ కె కోటేశ్వరరావు



**కోట, మేజర్ న్యూస్** విద్యతోనే విద్యార్థుల కుటుంబ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చని శ్రీ భారత్ ట్రస్ట్ చైర్మన్ కె కోటేశ్వర రావు అన్నారు. కోట మండలం గోవిందపల్లి పల్లెపాలెం గ్రామంలో మంగళవారం సాయంత్రం పాఠశాలగా నిర్వహిస్తున్న విద్యా వికాస కేంద్రంను శ్రీ భారత్ ట్రస్ట్ చైర్మన్ కె కోటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ వివిధ ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ పరంగా సామాజికపరంగా విద్యార్థులలో ప్రశ్నలను వేసి అడిగి తెలుసు కున్నారు. చదువు అనేది సామాజికంగానే కాకుండా ఆ కుటుంబానికి ఒక వరం అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ముందుగా కోటేశ్వరావు గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించి తమ ట్రస్టు ద్వారా చేపట్టే కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెదకాపు అక్కంగారి మస్తానయ్య, గ్రామ కాపులు కొండూరు నాగయ్య, కానిగారి గోపాలయ్య, గాలింగారి వెంకటేశ్వర్లు, అక్కయ్యగారి వెంకటేశ్వర్లు, సురేష్, టీచర్ సురేఖ,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్కు దీటుగా వైద్యం అందజేయడానికి ప్రత్యేక చర్యలు

మొదటిపేజీ తరువాయి

కుటుంబ సంక్షేమ శాఖలోని పోషకాహార, అనుబంధ ఆరోగ్య సేవల ఉప కమిషనర్ డాక్టర్ జోయా అలీ రిజ్వీ నేతృత్వంలోని 12 మంది సభ్యులతో కూడిన బృందం ఈరోజు జిల్లా కలెక్టర్ కలిశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తక్కువ ఖర్చులో ఎక్కువ వైద్య సేవలు అందించే లక్ష్యంతో కుప్పంలో పైలెట్ ప్రాజెక్టుగా టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ మంచి ఫలితాలు సాధించు చున్నదని, జిల్లా అంతట ఈ కార్యక్రమాలు నిర్వ హించడానికి చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఆరోగ్య వ్యవస్థలో ఒక జిల్లా సమగ్ర ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై టాటా ఎండీ, మైనా మహిళా కేర్ ఎన్ గ్రోత్ భాగస్వామ్యంతో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను అందించడానికి చిత్తూరు జిల్లా సంజీ విని ప్రాజెక్టును స్మార్ట్ మోడల్గా ప్రయోగాత్మకంగా ప్రారంభించి మంచి ఫలితాలు సాధించుచున్నామని వివరించారు. హైబ్రిడ్ ఎంఎంయూ హబ్-ల్యాబ్ మోడల్ని ఉపయోగించి ఎన్ సి డి సస్పెండ్ ధృవీకరించబడిన కేసుల కోసం ఉచిత డయాగ్నస్టిక్స్ పైలెట్ అమలు చేయడం జరిగిందని వివరించారు. 2030 కి ముందే మాతాశిశు ఆరోగ్య సంబంధిత స్థాయిని జిల్లా సాధించిందని, 2024-25 సంవత్సరానికి సంబంధించి 11,01,590, 25-26 సంవత్సరానికి అక్టోబర్ 2025 వరకు 5,97,413 ఈ-సంజీవని సంప్రదింపులు వచ్చాయి. ప్రసూతి ఆరోగ్యం పనితీరుపై ఆర్థిక సంవత్సరం 2025-2026 సెప్టెంబర్ 2025 వరకు బలమైన జనన పూర్వ తీసుకోవడం కానీ సంస్థాగత ప్రసవాలు, ప్రమాద గుర్తింపు రక్తహీనత నియంత్రణలో అంత రాయాలు ఉన్నాయని, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ 16 ఏసీ వాహనాల ద్వారా నెలకు 20,000 మంది తల్లులు హోమ్-డ్రాప్ సేవను పొందుతున్నారు. అధిక ప్రమాదం, తీవ్రమైన రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీల దరికే డెలివరీకి ముందు డిజిటల్ మెటర్నల్ టూల్స్ ఆశా శిక్షణ రిఫ్రెషర్ కోసం మొబైల్ అకాడమీ నిర్వహించడం జరిగిందన్నారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ స్క్రీనింగ్: ముఖ్యమంత్రి సెప్టెంబర్ 17, 2025న ప్రారంభించిన ఎన్ సి డి 4.0 ప్రోగ్రాం కింద, మధుమేహం, రక్తపోటు, నోటి, రొమ్ము, గర్భా శయ క్యాన్సర్ స్క్రీనింగ్ సక్రమంగా జరుగుతోందని చెప్పారు. ఇప్పటి వరకు 18 ఏళ్ళు పైబడిన జనా భాలో 72.4% మందిని స్క్రీన్ చేశామని తెలిపారు. వ్యాధి భారం పై సమగ్ర అవగాహన కలిగి, తగిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సాయపడుతుంది. ఈ పరీక్షల కోసం భవ్యా హెల్త్ సర్వీసెస్ సంస్థ 3 హబ్లను ఏర్పాటు చేసింది. ఈ హబ్లలో సుమారు 90,000 మంది రోగుల రక్త నమూనాలు అత్యాధునిక పరికరాల ద్వారా పరీక్షించబడతాయి. వీటిలో హీమటాలజీ అనలైజర్, ఫుల్ ఆటోమేటిక్ బయోకెమిస్ట్రీ అనలైజర్, ఎలక్ట్రోలైట్ అనలైజర్ వంటి ఆధునిక పరికరాలు ఉన్నాయి.ఈ హబ్లలో కంప్లీట్ బ్లడ్ పిక్చర్ , బ్లడ్ గ్లూకోస్ టెస్టులు, లివర్ ఫంక్షన్ టెస్టులు, కిడ్నీ ఫంక్షన్ టెస్టులు వంటి నిర్ధారణాత్మక పరీక్షలు నిర్వహించబడతాయి. ఇవి వ్యాధి భారాన్ని అంచనా వేయడానికి కీలకంగా ఉపయోగపడతాయి. ఈ కార్యక్రమంలో అర్పితా డి ఈ, జూనియర్ కన్సల్టెంట్, జాతీయ ఆరోగ్య మిషన్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ శ్రీ హరి కృష్ణన్, కన్సల్టెంట్, ఎన్హెచ్ఎం ఫైనాన్స్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డాక్టర్ పార్థవి థాంపీ, రీసెర్చ్ కోఆర్డినేటర్, రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థల వనరుల కేంద్రం డాక్టర్ సి.వి.ఎస్. రాయుడు, అసోసియేట్ ప్రొఫెసర్, కమ్యూనిటీ మెడిసిన్, ఆంధ్రప్రదేశ్. డాక్టర్ ఎస్. రామచంద్రరావు, అసోసియేట్ ప్రొఫెసర్, రీప్రొడక్టివ్ బయోమెడిసిన్ విభాగం, జాతీయ ఆరోగ్య , కుటుంబ సంక్షేమ సంస్థ స్టేట్ జాయింట్ డైరెక్టర్ లు ఎల్ బి ఎస్ హెచ్ దేవి, సతీష్ కుమార్,, డి. ఎం అండ్ హెచ్ ఓ డా. డి టి సుధారాణి, డి సి హెచ్ ఎస్, డి ఐ ఓ, డి పి ఎం, టి బి అధికారి, డాక్టర్లు, ప్రోగ్రాం అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరుణాకర్ రెడ్డి కేఏ పాల్కు ఎక్కువ.. కమెడియన్కు తక్కువ..

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, మేజర్ న్యూస్:** ఫ్లెమింగో పక్షుల విడిది, స్థిరంగా ఉండే నివాసాల ఏర్పాటుపై జనసేన అధ్యక్షులు, రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి పేరు కోసం వక్రీకరించారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విమర్శించారు. గతంలో ఆరు నెలలు మాత్రమే పులికాట్ లో కనిపించే ఫ్లెమింగో పక్షులు ఇటీవల కాలంలో ఏడాది పొడవునా కనిపిస్తుండటంతో తుఫాన్ ప్రభావం నుంచి రక్షణ కల్పించేలా విడిది కేంద్రాలు, స్థిరంగా ఉండే నివాసాలు ఏర్పాటు చేసి ఎకో టూరిజాన్ని పెంపొందించాల్సి అవసరం ఉందని పవన్ కళ్యాణ్ చెప్పారని ఆయన తెలిపారు. మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి తిరుపతికి పట్టిన కరోనా కర్ రెడ్డని ఆరోపించారు. పదవి పోవడంతో నట్లు లూజై నోటి కొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. రాజకీయాల్లో కరుణాకర్ రెడ్డి కేఏ పాల్ కు ఎక్కువ కమిడియన్ కు తక్కువని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విమర్శించారు. ఫిష్ ఆంధ్రాపేరుతో యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన గొప్ప నాయకుడు హయాంలో వైసిపి నాయకులుకు చేపల భాష మాత్రమే తెలున్నారు. ఫ్లెమింగో పక్షులను బంధించి పులికాట్ లో ఉంచేద్దామని పవన్ కళ్యాణ్ ఎప్పుడూ అనలేదని ఆయన చెప్పారు. పర్యాటకరంగ అభివృద్ధితోపాటు ప్రకృతి ప్రేమికుల కోసం ఫ్లెమింగో పక్షుల కోసం విడిది, తుఫాన్ ల ను తట్టుకునేలా నివాసాలు ఏర్పాటు చేయాలని మాత్రమే పవన్ కళ్యాణ్ చెప్పారని ఆయన తెలిపారు. 13,323 గ్రామపంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహించిన ఘనత పవన్ కళ్యాణ్ దని ఆయన చెప్పారు. సచి వాలయంకు కూడా రాకుండా ఇంట్లో సెట్ వేసుకుని పని చేసిన నాయకుడు పులివెందుల ఎమ్మెల్యే అన ఆయన ఆరోపించారు. వైసిపి పాలనలో దోచుకున్న ప్రతి ఒక్కరు జైలుకెళ్ళుతున్నారని త్వరలోనే కరోనాకర్ రెడ్డి జైలు కెళ్ళడం ఖాయమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజా రెడ్డి, హరిశంకర్, బాజ్జీ, రాజేష్ ఆచ్చారి తదితరులు పాల్గొన్నారు.

# మీ సంతకం..పిల్లల భవిష్యత్‌కు బాట: కామిరెడ్డి

- తల్వాయిపాడులో ఘనంగా రచ్చ బండ కార్యక్రమం
- ముఖ్య అతిధులుగా పాల్గొన్న కామిరెడ్డి



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** మీ సంతకమే మీ పిల్లల భవిష్యత్ కు బంగారు బాట వేస్తుందని,ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటీకరణకు వ్యవతిరేకంగా నిరసిస్తూ వైసీపీ అధినేత జగన్ మోహన్ తీసుకొని వచ్చిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో తల్వాయిపాడు గ్రామానికి చెందిన ప్రజలు భాగస్వామ్యం కావాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని తల్వాయిపాడు, పెన్నేపల్లి, కానూరు గ్రామంలో వైసీపీ ప్రజా ఉద్యయం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశాం న్నారు. పలు కళాశాలలో నడుస్తున్నాయని, కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. పేదవాళ్లు అభివృద్ధి చెందడం ఇష్టం లేని సీఎం చంద్రబాబు మెడికల్ కళాశాలన్నీ ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. మెడికల్ కళాశాలను రక్షించుకుంటే భవిష్యత్తులో పేద పిల్లలు వైద్యులుగా అవుతారన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, వైసీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం,యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్ర,వాలంటీర్ వింగ్ శ్రీపురం మునిరాజ,నాయకులు కట్టా బాల సుబ్రహ్మణ్యం,వీరకుమార్,కుదిరి చక్రపాణి, బండి బాలు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ సిబ్బందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ



**గూడూరు, మేజర్‌న్యూస్** పురపాలక సంఘం అభివృద్ధికి సిబ్బంది సహాకారం ఎనలేనిదని కమిషనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం పురపాలక సంఘం సమావేశ మందిరంలో వార్డు పారిశుద్ధ కార్యదర్శులు, ఎమినిటీస్ కార్యదర్శులు పారిశుధ్య పనుల మేస్త్రీలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్‌చే నియమించిన నాలెడ్జ్‌పార్ట్నర్స్ ఆలిండియా ఇనిస్ట్యూట్ ఆఫ్ లోకల్‌సెల్ఫ్ గవర్నమెంట్ సిబ్బందిచే నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహిణ ఎంతో కీలకమన్నారు. దీనిపై సిబ్బందికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో వార్డు స్థాయి సిబ్బందికి తడి, పొడి చెత్తలో హానికర వ్యర్థాలు ప్లాస్టిక్ ఇ-వేస్ట్ నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. పెద్ద మొత్తంలో వ్యర్థాల నిర్వహణ వివిద పద్దతుల్లో వాటి నుచి పునరుత్పాదక వనరులు తయారీ సాంకేతిక రూల్స్ 2016పై శిక్షణలో తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడబ్యుఐఎల్ఎస్‌జి నుంచి ప్రకాశం జిల్లా కో-ఆర్డినేటర్ కోటేశ్వరావు, తిరుపతి జిల్లా కో-ఆర్డినేటర్ తేజు, నెల్లూరు జిల్లా కో-ఆర్డినేటర్‌వెంకటేశ్వర్లు శిక్షణ ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు సిబ్బంది, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు ఆర్ధిక సాయం అందచేసిన నాయకులు



**గూడూరు, మేజర్‌న్యూస్** మొంథా తుఫాన్ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న గిరిజను లకు ప్రభుత్వం మంజూరు చేసిన సాయాన్ని నాయకులు అందచేశారు. మంగళవారం తిక్కవరం పంచాయతి గిరిజన కాలనీ వాసులు ముంథా తుఫాన్ సమయంలో పునరావాస కేంద్రంలో గడిపారు. పునరావస కేంద్రంలో ఉన్న 75 కుటుంబాల వారందరికి ఒక్కో యూనిట్ కు 1000 రూపాయల చొప్పున మొత్తం 2 లక్షల రూపాయలు నగదు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, తిక్కవరం సర్పంచ్ ఓడూరు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిక్కవరం విఆర్‌ఓ శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి సుభాషిణి ఉప సర్పంచ్ ఆవుల ప్రభాకర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటలతోనే మానసికోల్లాసం

- టిడిపి అధికార ప్రతినిధి చిన్న బాబు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ఆటలతోనే విద్యార్థుల్లో మానసిక విల్లాసం పొందుతారని టిడిపిచిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధికార ప్రతినిధి చిన్న బాబు అన్నారు మంగళవారం కుప్పం బాదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్యామ్ దా సౌని ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్ వారు ఆధ్వర్యంలో క్రీడ సామాగ్రిని పంపిణీ చేశారు ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక శారీరిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్నారు సేవా సంస్థలు ప్రభు త్వ పాఠశాల విద్యార్థులకు క్రీడ సామాగ్రి అందించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయ వేలు సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ అధ్యక్షులు సుబ్ర హ్మణ్యం ఆర్గనైజర్ యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల క్రీడలు ప్రారంభించిన ఎంఎల్‌ఏ



**గూడూరు, మేజర్‌న్యూస్** ప్రభుత్వం పాఠశాలల్లో క్రీడలను ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ప్రారంభించారు. మంగళవారం ఉదయం అల్లూరు ఆదిశేషా రెడ్డి క్రీడా ప్రాంగణం నందు ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి అండర్-14, అండర్-17 బాల, బాలికల క్రీడా పోటీలలో విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. క్రీడలతో విద్యార్థుల్లో చురుకుదనం సహనం ఓర్పు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ సనత్‌కుమార్, ఎంఇఓ కాంచన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు నాయకులు బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీం, ఇజ్రాయేల్‌కుమార్, విజయ్‌శేఖర్‌రెడ్డి, మునిశేఖర్, నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన అధికారులు



**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు మండలం తిరుమూరు సచివాలయాన్ని మంగళవారం ఎంపీడీవో సాయిప్రసాద్, తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో ఉన్న పలు రికార్డులు ఇరువురు కలిసి పరిశీలించారు, పరిశీలనానంతరం సంబంధిత సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వర్క్ ఫ్రం హెూం (కౌశలం) సర్వే స్థితిని తెలుసుకున్నారు, త్వరితగతిన సర్వే ని పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని అదేవిధంగా ఎటువంటి అవకతవకలు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. సూచించారు, విధుల పట్ల ఎటువంటి అలసత్వం వహించకుండా హాజరు పట్టిక నందు క్రమం తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు, ప్రజలకు అందుబాటులో సిబ్బంది ఉండాలన్నారు. ఈ తనిఖీలో పంచాయతీ కార్యదర్శి హుస్సేన్ భాష, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## యశోదవి అసత్యపు ఆరోపణలు...

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండలం గాంధీ పురం నందు సర్వే నెంబర్ 15 లో చీరల వ్యాపారం కొరకు యశోద అనే మహిళకు బడుగుకు ఇచ్చామని అయితే ఆమె బాడుగ ఇవ్వకుండా ఆ స్థలం నాది అని మా పైనే కేసు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తుందని స్థల యజమాని రాజేశ్వరరావు మంగళవారం ప్రెస్ క్లబ్ లో మాట్లాడనారు. స్థలంలో నుండి ఖాళీ చేయమని అడగ్గా మా పైనే నానా బూతులు తిడుతూ కేసులు పెట్టడంతో, మాకున్న ప్రజా సంఘాల పరిచయాలతో వారిని కలవడం జరిగిందన్నారు. దీనిపైన అధికారులు స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు.

## టెన్నిస్ క్రీడాకారులకు సిఐ నాగార్జున రెడ్డి సత్కారం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి క్లాసిక్ టెన్నిస్ అకాడమీ క్రీడాకారుడు జాతీయ స్థాయి లాన్ టెన్నిస్ పోటీలలో అర్హత సాధించి ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున శ్రీకాళహస్తి క్రీడాకారుడు బి జయ సాయికుమార్ ఎంపిక అవ్వడం పట్ల శ్రీకాళహస్తి టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి ఈ క్రీడాకారుల్ని వారి కుటుంబ సభ్యుల్నీ, కోచ్ లు మునికృష్ణ, వంశీ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ సెక్రెటరీ కిషోర్ కుమార్ క్రాంతి గంగయ్య పాల్గొన్నారు.

## వ్యవసాయ మోటర్ స్టార్టర్లు మాయం

**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని నెలబల్లి పంచాయతీలోని భీమవరం గ్రామం లోని పంటపొలాల్లో సోమవారం అర్ధరాత్రి దొంగలు హల్చల్ చేసారు.వ్యవసాయ సాగుకు రైతులు ఉపయోగిస్తున్న 15 విధ్యుత్ మోటర్ స్టాటర్లను గుర్తుతెలియని దుండగులు అపహరించారు.మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన రైతులు పొలం పనుల నిమిత్తం పొలాల్లో వెళ్లి చూడగ స్టాటర్లు,విద్యుత్ వైర్ కు ఉన్న కాపర్ ను చోరీ జరిగినట్లు గుర్తించారు. ఈ మేరకు రైతులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై నాగరాజు చోరీ జరిగిన ప్రదేశాన్ని పరశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# రాజనేని సాయంతో యువకుడికి కొత్త జీవితం





**గూడూరు, మేజర్‌న్యూస్** నడవలేక చక్రాల ఖుర్చీకే పరిమితం జీవితం అంధకారం అనుకుంటున్న స్థితిలో రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ సాయంతో నూతన జీవితం ప్రారంభించి యువకుని వైనమిది. గూడూరు పట్టణానికి చెందిన వెందోటి దిలీప్ అనే వ్యక్తి కీళ్ళ వాతంతో ఖుర్చీకి పరిమితంతో నాలుగేళ్లు బాధను అనుభవించారు. ఈ విషయం ట్రస్ట్ దృష్టికి వెళ్లడంతో ట్రస్ట్ చైర్మెన్ శ్రీనివాసులునాయుడు మంచి మనసుతో ఆదుకున్నారు. కీళ్ల వాతంతో బాధపడుతున్న దిలీప్‌కు వైద్యం అందించేందుకు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ 2017లో ముందుకు వచ్చింది. అప్పటి నుంచి ట్రస్ట్ ఛైర్మెన్ రాజనేని శ్రీనివాసులునాయుడు దిలీప్ వైద్య ఖర్చులకు ఆదుకుంటూ వచ్చారు. నడవలేక వీల్ చైర్‌లో ఉన్న దిలీప్ ప్రస్తుతం లేచి తన పని తాను చేసుకుంటూ, నేడు కళాశాలకు వెళ్లి చదువుకుంటన్నాడు, ప్రతి ఆరునెలలకు ఒక్కసారి హైదరాబాద్ అపోలో హాస్పిటల్‌కి వచ్చి చెక్ చేయించుకోవాల్సి రావడంతో ట్రస్ట్ ద్వారానే 2017 నుంచి వైద్యఖర్చులకు ఆర్థిక సహాయం చేశారు. మంగళవారం (4వతేదిన) హైదరాబాద్ అపోలో హాస్పిటల్ లో వైద్యం చేయించి, ఆరు నెలలకు సరిపడా మందులు ఇవ్వటం జరిగిందని ట్రస్టు వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు తెలియజేశారు. కొత్త జీవితానికి దారి చూపిన రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు శ్రీనివాసులునాయుడికి జీవితాంతం రుణపడి ఉంటామని దిలీప్ అతని కుటుంబ సభ్యులు తెలిపారు.






**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రమైన చిత్తూరులో ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో ఒకటైన సీతమ్స్ ఇంజనీరింగ్ విద్యాసంస్థలో వారం రోజుల గడువులో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ కళాశాల మాజీ ఎంపీ , టిటిడి బోర్డ్ చైర్మన్ డీకే ఆదికేశవులు నాయుడుకు చెందినది, సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో వారం రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడడం పై ఇంజనీరింగ్ కళాశాలలో ఏం జరుగుతోందని చర్చ జరుగుతుంది ఈ కళాశాలలో చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులు ఇంజనీరింగ్ కళాశాల

## సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో

# ఏం జరుగుతోంది

**- వారం రోజుల్లో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థుల ఆత్మహత్య**



తృతీయ సంవత్సరం చదువుతున్న జీడీ నెల్లూరు మండలం సామిరెడ్డిపల్లికి చెందిన నందిని రెడ్డి కళాశాల భవనం పై నుండి దూకి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించింది చికిత్స పొందుతోంది మంగళవారం చిత్తూరు నగరం లోని సంజయ్ గాంధీ కాలనీకి చెందిన మాజీ కార్పొరేటర్ దివంగత శశి కుమార్ తులసి దంపతుల కుమారుడు రుద్రమూర్తి సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు బీటెక్ డేటా సైన్స్ తృతీయ సంవత్సరం చదువుతున్నారు. ఏం జరిగిందో తెలియదు మంగళవారం కళాశాల మూడో అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే రుద్ర మూర్తి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ సంఘటనపై మృతుడు రుద్ర మూర్తి తల్లి తులసి బంధువులు స్నేహితులు, కళాశాల ఎదుట ఆందోళన చేశారు యాజమాన్య వేదింపులు కారణంగానే తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు అంటూ మృతుడి తల్లి తులసి ఆవేదన వ్యక్తం చేశారు తన కుమారుడి ఆత్మహత్యకు గల కారణాలను తెలపాలంటూ యాజమాన్యంపై తీవ్రమైన స్థాయిలో మండిపడ్డారు. సీతమ్స్ యాజమాన్యం ఒత్తిడి కారణంగానే తన కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్ఓడి కళాశాల యాజమాన్యం సమాధానం చెప్పాలంటూ కళాశాల ఎదుట బైఠాయించారు. తాలూకా సిఐ నిత్య బాబు పూతలపట్టు సిఐ కృష్ణమోహన్, విద్యార్థి రుద్ర మూర్తి ఆత్మహత్య కి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ స్థాపనే మా లక్ష్యం

**– తిరుపతి లోని వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ మరింత అభివృద్ధి చేస్తున్నాం**

**– స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. మంగళవారం తిరుపతి పద్మావతి అతిధి గృహంలో నగరపాలక సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరంలో ఇంటింటి చెత్త సేకరణ, తరలింపు, ప్రాసెసింగ్ తదితర విషయాలను డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ లు వివరించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధన కొరకు గత 11 నెలలుగా ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల





అమలును పరిశీలించి తగు సూచనలు ఇచ్చేందుకు చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లోని ఐదు మున్సిపాలిటీ ల్లో సమీక్షా సమావేశాలు నిర్వహించామని తెలిపారు. తిరుపతి లో పెద్ద ఎత్తున బయో మైనింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిన కొన్ని వేల టన్నుల చెత్త ను శుభ్రం చేస్తున్నామని తెలిపారు. ఈ చెత్త ను శుభ్రం చేసిన ప్రాంతాలను సుందరమైన పార్కులుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. తిరుపతి గ్రీనరి అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మతో కలసి పార్కులు పెంచి ప్రజలకు ఆహ్లాధకరమైన వాతావరణం తెచ్చేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తిరుపతి లోని తూకివాకంలో గల ఇంటిగ్రెటెడ్ వెస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను ముఖ్యమంత్రి పరిశీలించారని ఆ ప్లాంట్ ను స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చేసేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రిసైక్లింగ్ ఫ్యాక్టరీ లు కూడా తిరుపతి ప్రాంతాల్లో రానున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా స్టేట్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్. సి. మునికృష్ణ, తదితరులు సన్మానించారు. మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ.లు రమణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# కృష్ణ దాసనపల్లి వద్ద రూ.58 కోట్లతో మరో కొత్త పరిశ్రమ

**- స్థలాన్ని పరిశీలించిన కంచర్ల శ్రీకాంత్, కడ పిడి వికాస్ మర్మత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండలం కృష్ణదాసనపల్లి గ్రామం వద్ద మరో కొత్త ప్రాజెక్టును ఆవిష్కరించనున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ పిడి వికాస్ మరమ్మత్ తెలిపారు. దీనికి సంబంధించి మంగళ వారం కంపెనీ ప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన చేశారు. శ్రేష్ట రెన్యూవల్స్ ఆధ్వర్యంలో చేపట్టే ఈ పరిశ్రమలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా కంప్రెస్డ్బయోగ్యాస్ తయారు చేయనున్నట్లు కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. ఇందుకుగాను సంస్థ 58 కోట్ల రూపాయలతో 10 ఎకరాల స్థలంలో పరిశ్రమను ఏర్పాటు చేయనట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుయితే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వ్యక్తం చేశారు. ఈ





ప్రాజెక్టును 2026 మే నెలలో మొదలుపెట్టనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున కుప్పంలో పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ద్వారా వివిధ సంస్థలను కుప్పంకు ఆహ్వానించి వారికి భూములు ఇతర సహాయ,సహకారాలు అందించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే 10కి పైగా పెద్ద, చిన్న శ్రమలతో ఎంఓయు లు చేసుకున్నామని త్వరలో ఈ పరిశ్రమలు కార్యరూపం దాల్చినట్లు కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్,తెలుగుదేశం పార్టీ నాయకులు మహేంద్ర, సుబ్బు, వేడి, ఈ ఆర్ బి బాలాజీ, జెకె సంతోష్, సతీష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

**– ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** చిన్న చిన్న విభేదాలు ఉన్నా సర్దుకుని సమిష్టిగా పని చేసి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వి.మిట్టపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. కుప్పం మండల పరిధిలోని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. వందకు వందశాతం కూటమి అభ్యర్థులను గెలిపించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కానుకగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, ఉపాధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, నాయకులు సాంబశివం, చలపతి, లీలా వెంకటేష్, శేఖర్ ఏ.వి రవి,హైదరవలీ, వల్లియప్పా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించాలి ప్రభుత్వ విప్: థామస్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండలం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక( గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని మంగళవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల వద్ద నుంచి వచ్చిన సమస్యలన్నిటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ లబ్ధి పొందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం సీఎం సహాయ నిధి నుంచి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఫాతిమా 30,514 రూపాయలు, పురుషోత్తం రెడ్డి 25,000 రూపాయలు, జయ సావిత్రి 38,400 రూపాయలు, పుష్పమ్మ 33,795 రూపాయలు.పరిమళ 74,474 రూపాయలు .భారతి 97,474 రూపాయలు,.సుబ్రహ్మణ్యం నాయుడు 25,116 రూపాయలు మొత్తం 7 మందికి 3,25,213 లక్షల రూపాయలను లబ్ధిదారులకు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గుర్రప్ప, ఎంపీడీవో సతీష్ రాజు, ఎస్సై రాజశేఖర్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.







## మునిసిపల్ కమిషనర్లతో తుడా చైర్మన్ సమీక్ష

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తుడా పరిధిలోని అన్ని మునిసిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఇంజినీరింగ్ అధికారులు సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్ఆర్ఎస్, బిపిఎస్, పట్టణ ప్రణాళిక, మౌలిక వసతులు కల్పన,ఆదాయ వనరుల మెరుగుపరచడం అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. తిరుపతి పరిసర పట్టణాల్లో అభివృద్ధి వేగవంతం చేయడమే ఈ సమావేశం ప్రధాన లక్ష్యంగా తుడా చైర్మన్ పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో తుడా పరిధిలోని పురపాలక సంఘాలకు 4.52 కోట్లు కేటాయిస్తే కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలంలోనే 7.17 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు.తిరుపతి గరుడ వారధి ఫ్లైఓవర్ పైన ప్రమాదాల నివారణ చర్యలను తక్షణమే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. తుడా అధికారులు మున్సిపల్ శాఖ అధికారులు సమన్వయం చేసుకొని పనిచేస్తూ పట్టణాభివృద్ధి లో ముందుకు వెళ్ళాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుడా పరిధిలోని మున్సిపల్ కమిషనర్లు, తుడా సెక్రటరీ డా.శ్రీకాంత్ బాబు ఎస్ ఈ కృష్ణారెడ్డి కృష్ణారెడ్డి ఈ ఈ రవీంద్ర ,టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు, అర్బన్ లోకల్ బాడీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూసేకరణ, నిర్మాణ పనులు నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలి

### – జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలపై పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, తిరుపతి,, సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, కిరణ్మయి, రోడ్డు భవనాల శాఖ ఎస్.ఈ రాజా నాయక్, రైల్వే ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై రేణిగుంట, పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను



వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ లను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలిసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ, బానుప్రకాష్ రెడ్డి, తిరుపతి, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, తిరుపతి తహసీల్దార్ సురేష్, సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను సహాయక చర్యల్లో కృషి చేసిన యంత్రాంగానికి అభినందనలు

### – జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో కూడిన పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక ్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు,మునిసిపల్ కమీషనర్లు, తహసిల్దార్లు, ఎంపిడిఓలు, మండల అధికారులు తదితరులతో వర్చువల్‌గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలపై జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డా .ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాను సహాయక చర్యల్లో సమష్టిగా కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రానున్న రెండు మాసాల్లో కూడా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలన్నారు. ప్రతి సోమవారం అన్ని మండల, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలన్నారు. సంబంధిత అధికారులు ప్రతి అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్‌కు వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ఈ క్రాఫ్ సంబందించిన పెండింగ్ పనులను జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు విలేజ్ వ్యవసాయ అధికారులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జూమ్ కాన్ఫెరెన్స్ ద్వారా మున్సిపల్ కమీషనర్లు తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్ళూరుపేట ఆర్డిఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, పోలీస్ శాఖ అధికారులు, తహసీల్దార్ లు మరియు డ్వామా పిడి శ్రీనివాసరావు, డీఆర్‌డి ఏపిడి శోభన్ బాబు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్. ఈ చంద్రశేఖర రావు, ఆర్అండ్‌బిఎస్.ఈ రాజానాయక్, డీఎం హెచ్‌ఓ బాలకృష్ణ నాయక్, డిసి హెచ్ఎస్ ఆనందమూర్తి, ల్యాండర్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, జిఎస్‌డబ్ల్యుఎస్ కోఆర్డి నేటర్ జగదీష్, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్, సివిల్ సప్లై అధికారి రాజు, విద్యా శాఖాధికారి కుమార్, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ లాలప్ప నాయక్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ అధికారి శ్రీ రామ్ కుమార్ సంక్షేమ శాఖాధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఎస్వీయూ ఘటనలో బాధ్యులపై చర్యలు తప్పవు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మహిళా విద్యార్థులపై జరిగిన ఘటనలో బాధ్యులపై చర్యలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. ఎస్వీయూలో జరిగిన సంఘటనపై టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి జరిగిన సంఘటనను మంత్రికి స్పష్టంగా వివరించారు. ఎస్వీయూలో అధ్యాపకుడు మహిళా విద్యార్థులపై జరిగిన ర్యాగింగ్ ఘటనను ఫుల్ శాఖ సరిహద్దు ప్రారంభించిందని మంత్రికి తెలియజేశారు. ఎస్వీలో జరిగిన ర్యాగింగ్ ఘటనపై స్పందించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాకింగ్ భూతాన్ని తరిమి కొట్టే దిశగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని హేమంత్ రాయల్ ను మంత్రి ఆదేశించారు. ర్యాగింగ్ పాల్పడిన ఎంతటి వాళ్ళనైనా ఉపయోగించేది లేదని మంత్రి హెచ్చరిస్తూ ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా విద్యార్థులలో చైతన్యం తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతామని విద్యాశాఖ మంత్రి నరా లోకేష్ హామీ ఇచ్చారు.

## శివుని సేవలో చీరాల ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మంగళవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన చేసిన ఎమ్మెల్యేకి పాలక మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, సభ్యులు రజిని ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో ఎమ్మెల్యే స్వామి అమ్మ వార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు నాగభూషణం, వెంకటస్వామి, మోహన్, రవి, శేఖర్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం నేత

**తిరుపతి, మేజర్ న్యూస్ :** జిల్లాలోని కార్పొరేట్ సెలూన్ షాపుల లైసెన్సులను రద్దు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు రాష్ట్ర ధన్వంతరి నాయీ బ్రాహ్మణ కన్వీనర్ సిబ్యాల సుధాకర్, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం తిరుపతి నగర అధ్యక్షులు సహదేవ జయకుమార్ లు మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నాయి బ్రాహ్మణ కులవృత్తిని నాయి బ్రాహ్మణులే చేసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పేటెంట్ హక్కు కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ను సిబ్యాల సుధాకర్, సహదేవ జయకుమార్ లు కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను నాయి బ్రాహ్మణ సంఘం నేతలు శాలువతో ఘనంగా సత్కరించారు.



## స్వదేశీ వస్తువుల వాడకంపై క్షేత్రస్థాయిలో అవగాహన పెంచాలి :పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి

### – పాపారెడ్డికి తుమ్మగుంట ఘన సన్మానం

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** నరేంద్ర మోదీ సారధ్యంలో ఆత్మనిర్భర భారత్ కల సాకారానికి స్వదేశీ వస్తువుల వినియోగంపై క్షేత్రస్థాయిలో అవగాహన పెంపొందించాలని భారతీయ జనతా పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చిట్టమూరు మండల భాజపా నాయకులు,కార్యకర్తలతో ఆ పార్టీ మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కొత్తగుంటలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాపారెడ్డి మాట్లాడుతూ విదేశీ వద్దు స్వదేశీ ముద్దు నినాదంతో ఇంటింటా స్టిక్కర్లు,పాంప్లెట్లు పంపిణీ కార్యక్రమాన్ని మండలంలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. భాజపాను సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్రియాశీలకంగా పనిచేయాలని, అటువంటి వారికి ప్రాధాన్యం కల్పించి, మరింత ప్రోత్సాహం



కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మండలానికి మొట్టమొదటి సారిగా విచ్చేసిన పాపారెడ్డికి స్థానిక నాయకులు తుమ్మగుంట భాస్కర్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ముద్దురెడ్డి వెంకటసుబ్బారెడ్డి,ప్రధాన కార్యదర్శి సుంకర రమణయ్య, అంజూరు అంకయ్య,పత్రి బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారికి వెండి గంగాళం విరాళం

**తిరుమల మేజర్ న్యూస్:** హైదరాబాద్ కు చెందిన జక్కారెడ్డి శ్రీనివాసులు రెడ్డి అనే భక్తుడు తిరుమల శ్రీవారికి మంగళవారం ఉదయం రూ.30 లక్షలు విలువైన 22 కేజీల వెండి గంగాళాన్ని విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ముందు ఆలయ అధికారులకు గంగాళాన్ని అందజేశారు.

## చెకుముకి టాలెంట్ పోటీల్లో సోక్రటీస్ విద్యార్థుల ప్రతిభ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో దేవళంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయికి ఎన్నికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గుణశేఖర్ తెలిపారు. మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ లో సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు బి నంజన, ఎం మానస, డి హర్షిత రెడ్డి లు ప్రథమ స్థానం సాధించడం పట్ల కరస్పాండెంట్ గుణశేఖర్ విద్యార్థులను అభినందించారు. ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థులకు జేవివి వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రముని, వెదురు కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతీష్ కుమార్, జె వి వి కన్వీనర్ ఉదయ భాస్కర్ గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను మరియు మెడల్స్ ను అందజేశారు. త్వరలో జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి టాలెంట్ టెస్ట్ లకు గెలుపొందిన విద్యార్థులు పాల్గొననున్నట్లు కరస్పాండెంట్ గుణశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో సోక్రటీస్ హై స్కూల్ గణిత అధ్యాపకులు గణేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐటిఐలో కాంటాక్ట్ అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐలో కాంట్రాక్ట్ అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆనంద తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిఐలో ఖాళీగా ఉన్న పోస్టులు డ్రెస్ మేకింగ్ ,కోపా, ఐఎంసి, పిపిపి విధానంలో బతికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 9 సాయంత్రం 5 గంటలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## భూమి వివాదంలో వ్యక్తిపై దాడి.. ఊడిన దంతాలు

– బాధితుడు పోలీసులకు ఫిర్యాదు



**వి.కోట మేజర్‌న్యూస్ :** వి.కోట వ్యక్తిపై దాడి చేసిన సంఘటనలో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుని కథనం మేరకు వివరాలు మండల పరిధిలోని ఎస్ బండపల్లి గ్రామపంచాయతీ బెల్లకుంట గ్రామానికి చెందిన సీ.ఎం, బెటప్ప కుమారుడు సి.బి,దొరస్వామి మరియు అతని అన్న నాగరాజుకు భూ సమస్యల భాగ పరిష్కారాల వివాదం నడుస్తున్నది అన్నారు. తన అన్న నాగరాజు అదే గ్రామానికి చెందిన పరంధామతో పాటు అతని అన్నదమ్ములకు భూ సమస్యల బాగా పరిష్కార విషయం చెప్పాడు. మనలో మనం మాట్లాడుకుందామని వారికెందుకు చెప్పాల్సి వచ్చిందని బాధితుడు నాగరాజుతో చెప్పడంతో, నాగరాజు వెళ్లి పరంధామ కుటుంబానికి విషయాన్ని చేరవేశాడు. సోమవారం రాత్రి సుమారు 10.30 గంటల సమయాన పరంధామతో పాటు కిట్టప్ప,విజయ్ కుమార్, వెంకటేష్, సుబ్బన్న, బాలప్ప, సంపత్, వెంకట లక్ష్మమ్మ మరియు నాగరాజ్,ఆనంద్, బేబీలు పథకం ప్రకారం దాడి చేసి తీవ్రంగా రక్త గాయాలైనట్లు దాడిలో భాగంగా మూడు దంతాలు విరిగి కింద పడ్డాయి అన్నారు. ఈ మేరకు బాధితుడు వి.కోట ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కుప్పంకు తరలించారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## ప్రైవేటుపరం చేయడం అన్యాయం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయాలనుకోవడం దురదృష్టకరమని వైఎస్సార్సీపి నాయకులు వయ్యాల కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కాపుగున్నేరి పంచాయతీలో మంగళవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైద్య కళాశాలన్నింటిని ప్రభుత్వం నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంకయ్య, మధుమోహన్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, సుధాకర్ రెడ్డి, వెంకట మునిరెడ్డి, వేణు రెడ్డి, గురు ప్రసాద్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విధులు నుంచి ఉపాధ్యాయులు తొలగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిల్లా లోని రేణిగుంట మండలంలో విధులు నిర్వహిస్తున ఉపాధ్యాయులు పి.దేవరాజులు 2022 జూన్ నుంచి విద్యాశాఖ అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరు కావడం లేదని డీఈఓ కేవీఎన్ కుమార్ తెలిపారు. దీంతో పలు మార్లు ఆయనకు వ్యక్తిగతంగా మండల అధికారులు సమాచారం అదించడంతో పాటు పోస్టల్ ద్వారా సమాచారం అందించినా పట్టించుకోకపోవడంతో ఆయనను విధుల నుంచి తప్పించారని డీఈఓ తెలిపారు. అలాగే శ్రీకాళహస్తి మండల వ్యాయామ ఉపాధ్యాయులు ఏ. బాలకృష్ణ 2023 వతేదీ జనవరి నుంచి విధులకు హాజరు కాకపోవడంతో పలు మార్లు మండల విద్యాశాఖాధికారుల నుంచి పలు మార్లు మెమోలు ఇచ్చామని, ఎన్నిసార్లు చెప్పినా స్పందించక పోవడంతో ఆయనను విధులు విధులనుంచి తొలగించినట్లు డిఇఓ వెల్లడించారు.

## తిరుచానూరు అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జెఈఓ సమీక్ష



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల (నవంబర్ 17 నుండి 25వ తేదీ ) ఏర్పాట్లపై తిరుచానూరు ఆస్థాన మండపంలో మంగళవారం టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం సమీక్ష సమావేశం నిర్వహిం చారు. అనంతరం బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై ఆయన తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, టిటిడి సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జేఈఓ మీడియాతో మాట్లాడు తూ తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. గత సంవత్సరం కంటే ఈసారి భక్తులకు ఇంకా మెరుగైన విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలియజేశారు. తిరుపతి ఎస్పీ ఎల్ . సుబ్బరాయుడు మాట్లాడుతూ పంచమీ తీర్థం రోజు భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో తిరుచానూరుకు వచ్చే రోడ్లపై హెూల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. టీటీడీ సీవీఎస్వో కే.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ హెూల్డింగ్ ఏరియాస్, వాహన మార్గాలు, పుష్కరిణి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. టీటీడీ చైర్మన్, ఈవోలు ఇచ్చిన సూచనల మేరకు బ్రహ్మోత్సవాలు మరింత ఘనంగా జరగే విధంగా ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార కమిషనర్‌ను కలిసిన మండ్యం సుధాకర్



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్‌ను (ఎఫ్ఆర్టిఐ) ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మండ్యం సుధాకర్ మంగళవారం సచివాలయంలోని ఆయన ఛాంబర్ నందు యూనియన్ నాయకులతో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంక్షేమం, కాంట్రాక్టు ఉద్యోగుల శాశ్వతీకరణ, వేతనాల సమీకరణ వంటి పలు అంశాలపై కమిషనర్‌తో చర్చించారు. ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం రాష్ట్ర సమాచార కమిషనర్ రెహానా బేగంను ఫోరం ఫర్ ఆర్టిఐ జాతీయ అధ్యక్షుడు పత్తిపాటి చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఫోరం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు మట్టా ప్రసాద్,రాష్ట్ర అధ్యక్షుడు మండ్యం సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రెహనా బేగం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంను మీరు నచ్చకుండా దాని విలువలను కాపాడాలన్నారు. కొంతమంది ఆర్టిఐలను తప్పుగా ఉపయోగించి బ్లాక్ మెయిల్ చేయడాన్ని నివారించాలన్నారు. అవినీతిని అరికట్టేందుకు ప్రజలు ఈ చట్టాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. భావితరాలకు ఈ చట్టం ఉపయోగకరంగా ఉండేలా స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆమె పిలుపునిచ్చారు. వారం ఫర్ ఆర్టిఐ సంస్థ ప్రజల్లో అవగాహన పెంచడంలో చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు.

## సనాతన ధర్మ రక్షక మీరు ఇంకా ఎన్నో చేయాలి

–ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు
భూ మన కరుణాకర్ రెడ్డి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** పులికాట్ సరస్సులో ఫ్లెమింగో పక్షులకు శాశ్వత నివాసం కల్పించాలని డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ మాటలు అభినందనీయం. మీ పేరులోనే పవనం, కళ్యాణం రెండు ఉన్నాయి. సైబీరియ నుంచి వందల ఏళ్ల నుంచి వలస వస్తున్నాయి..వందల ఏళ్ల దూరం ప్రయాణించి పులస చేపల్ని కూడా గోదావరిలో ఉండేట్లు గా శాశ్వత నివాసం కల్పించాలని కోరుతున్నాం ఏప్రిల్, మే నెలల్లో శీతల వాతావరణం మీ అధీనంలో ఉంచుకుని రాష్ట్రం లో చల్లదనం శాశ్వతంగా ఉంచాలని కోరుతున్నాం. సనాతన ధర్మ పరి రక్షకా మీరు ఇంకా ఎన్నో చేయాలి. ప్రమాదాలు జరగకుండా రోడ్లు, దేవాలయాల్లో ప్రమాదాలు జరగకుండా, మద్యం మత్తులో అనర్థాలు జరగకుండా చూడాలి. మీరు గాల్లో పక్షుల్ని, నీటిలో చేపల్ని మీరు ఆధీనంలో ఉంచుకోవాలనుకోవడం అభినందిస్తున్నాము. ప్రకృతి ఆశించే శక్తి మీకు కలగాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నాను. ఇప్పటికే మీ జ్ఞాన తృష్ణ, ప్రజలకు అర్థం అయ్యింది.

## ప్రశ్నించడం విజ్ఞానాభివృద్ధికి ప్రారంభం



**పలమనేరు మేజర్‌న్యూస్:** జన విజ్ఞాన వేదిక న నిర్వహిస్తున్న మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు స్థానిక బాలికల ఉన్నత పాఠశాల పలమనేరులో ఘనంగా జరిగింది. ఈ సంబరాలలో పలమనేరు, గంగవరం మండలాల నుండి 105 విద్యార్థులు (35 టీములు ) పాల్గొని చెకుముకి పరీక్ష రాశారు. ఈ పరీక్షలను ప్రారంభిస్తూ పలమనేరు మండల జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి సుదర్శనాచారి మాట్లాడుతూ.... జనవిజ్ఞాన వేదిక నిర్వహించే మండల స్థాయి ప్రశ్నాపత్రం పిల్లలకు ప్రశ్నించడానికి అలవాటు చేస్తుందని, ప్రశ్నించడం ద్వారానే విజ్ఞాన అభివృద్ధి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయిని సుజాత మాట్లాడుతూ... జనవిజ్ఞాన వేదిక ప్రజలలో మూఢ విశ్వాసాలను నిర్మూలనకు కృషి చేస్తూ పిల్లలలో సృజనాత్మకతను పెంచుతోందని అభినందించారు. శ్రీపురం సీతారామయ్య నరేంద్ర సునీల్ బృందం పిల్లలందరికీ రైటింగ్ ప్యాడ్స్ బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యుగంధర్ బాబు, కల్లుపల్లి ప్రధాన ఉపాధ్యాయుడు చైతన్య, కోశాధికారి గిరిధర్ మూర్తి, సిద్ధార్థ, మల్లిచెట్ల దేవేంద్ర ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 20 పాటశాలలకు సమదుస్తులు అందుచేత



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలం లోని యల్లసిరి పాఠశాలలో విద్యార్థులకు నాయుడు పేట రోటరీ క్లబ్,అమ్మ ఫౌండేషన్ ద్వారా యూనిఫాం పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగురయ్య మాట్లాడుతూ మా రోటరీ క్లబ్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేశామని మా రోటరీ క్లబ్ ముఖ్య ఉద్దేశం పేదలకు విద్య, వైద్యం, ఒంటరి మహిళలకు ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా చేయూత ఇస్తున్నాం. కొంతమంది టీచర్స్ విద్యార్థులకు సరైన దుస్తులు లేవని మా దృష్టికి వచ్చిన వెంటనే మేము స్పందించి అమ్మ ఫౌండేషన్, నాయుడుపేట రోటరీ క్లబ్ సంయుక్తంగా దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం చిట్టమూరు మండలం లోని అరవపాలెం కాంప్లెక్స్ పరిధిలోని 20 పాటశాలలకు రోటరీ క్లాబ్, అమ్మ ఫౌండేషన్ సౌజన్యముతో దాదాపు 600 మందికి సమదుస్తులు అందజేశాము. అమ్మ ఫౌండేషన్ ఫౌండర్ కృష్ణవేణి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సహాయ సహకారాలతో అమ్మ ఫౌండేషన్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని రోటరీ క్లబ్ సభ్యులు, దాతల సహకారంతో ముఖ్యంగా ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు వారి బంధువులకు అన్నదాన కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ .కృష్ణయ్య, నాయుడుపేట రోటరీ క్లాబ్ ప్రెసిడెంట్ ఎ.నాగురయ్య, సెక్రటరీ బి సుబ్రహ్మణ్యం , అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కృష్ణ వేణి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంజుల, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, రోటరీ సభ్యులు పాలుగొన్నారు.

## చదలవాడలో విద్యార్థి ఆత్మహత్య

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రేణిగుంట రోడ్డులోని చదలవడ



ఇంజనీరింగ్ కళాశాలలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం కలకళం రేపింది. మంగళవారం ఇంజనీరింగ్ విద్యార్థి కళాశాల హాస్టల్లోని టెర్రస్ ప్రాంతంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నెల్లూరు స్టోన్ హౌజ్‌పేటకు చెందిన సాయి చెందు (20)గా అధికారులు గుర్తించారు. కళాశాల యాజమాన్యం ఫీజు కోసం తండ్రికి ఫోన్ చేసిన కొన్ని గంటల ముందే ఆత్మహత్య చేసుకోవడంపై అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. పోలిసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎస్వీ గోశాలను పరిశీలించిన టీటీడీ ఈఓ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర గోశాలను మంగళవారం టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పరిశీలించారు. గోశాల నిర్వహణ, గోవులకు అందుతున్న దాణా, వసతి, వైద్యం, తాగునీరు, పరిశుభ్రత తదితర అంశాలను టిటిడి ఈవోకు ఇంఛార్జీ డైరెక్టర్ డి. పణికుమార్ నాయుడు వివరించారు. దాదాపు 500 గోవులకు ఆధునిక వసతులతో నిర్మిస్తున్న సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ భవనాన్ని, గోశాలలో గోవులు, పేయ దూడలు ఉంటున్న షెడ్లను పరిశీలించారు. గోశాలలో పశువుల సంఖ్య, దాణా మిక్సింగ్ ప్లాంటు, అగరబత్తిల యూనిట్ వంటి కార్యాకలాపాలను ఈవో పరిశీలించారు. గోశాల, అగరబత్తిల యూనిట్ లోని సిబ్బందితో ఈవో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఎంతో ఉన్నత అసహ్యంతో ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద పిల్లలకు మధ్యాహ్నం భోజనం అందిస్తుందని లక్ష్మీపురం పాఠశాల కమిటీ చైర్మన్ హరి అన్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కావడంతో అన్ని పాఠశాలలకు అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్నం భోజనం అందిస్తున్న విషయం తెలిసిందే అన్నారు. పాఠశాలలకు పేద విద్యార్థులు వస్తున్నందున వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజనం సకాలంలో అందించాలన్నారు. ప్రస్తుతం చేపడుతున్న భోజన వసతులు చాలా బాగుందని ఇదేవిధంగా కొనసాగించాలని హరి అన్నారు. హరి మంగళవారం పిల్లలతో కలిసి భోజనం చేసి రుచి బాగుందని కితాబు ఇచ్చారు. ఇదేవిధంగా కొనసాగించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మంచి పేరు తీసుకోరావాలని ఆకాంక్షించారు.

## బిజెపి మండల ప్రవాస్ కార్యక్రమంలో కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రాపూరు మండలంలో నిర్వహించిన బిజెపి మండల కార్యకర్తలు సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొని, భవిష్యత్ లక్ష్యాలు, సంస్థాగత బలోపేతం, గ్రామ స్థాయి విస్తరణ కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి ఇంటా స్వదేశీ- ఇంటింటా స్వదేశీ"ఇది కేవలం నినాదం కాదు, మన దేశాన్ని స్వయం సమృద్ధి ఆత్మ నిర్భర భారత్ సుసంపన్నత వైపు నడిపించే తారకమంత్రం అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సమర్థ నాయకత్వంతో భారత్ అన్ని రంగాల్లో దూసుకెళ్తోందని ప్రపంచ దేశాలు నుంచి వివిధ వస్తువులను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ప్రపంచానికే భారత వస్తువులను ఎగుమతి చేసే స్థాయికి అభివృద్ధి చెందినదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ ఎస్ఎస్ఆర్ నాయుడు, మండల అధ్యక్షులు పెంచలయ్య, పార్టీ నాయకుడు వెంకటరమణ నాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు వేలం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** ప్రోహిబిషన్ అండ్ఎక్సైజ్ కార్యాలయం నందు ఈనెల 10వ తేదీ వివిధ కేసుల్లో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలను ఎక్సైజ్ సూపర్డెంట్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు పుంగనూరు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీస్ నందు వేలం వెయ్యడం జరుగుతుందని, వేలంలో పాల్గొను వారు ముందుగానే ఆధార్ కార్డ్ ,దరావత్ రుసుమం చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు చక్కటి అవకాశం



**యాదమరి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ అందిస్తున్న ఇంటర్మీడియట్ బాలిక విద్యార్థులకు, ఐఐటి, జెఇఇ, ఎన్ఇఇటి మెటీరియల్‌లను కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ ప్రిన్సిపాల్ ఎపి.లలిత బాలికలకు అందించారు. బాలికల కాలేజి అభివృద్ధికి ప్రిన్సిపాల్ ఎపి లలిత మేడంకి అధ్యాపకులైన కె.దామో దర్ రెడ్డి,మధుసూధన్ మహేష్,సుధాకర్,రాజేశ్వరి మరియు ఉపాద్యాయ బృందం యొక్క సమష్టి సహకారం ఎంతో సంతోష కరమై విషయం అని పిఆర్‌టియు.రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె.కనకాచారి అన్నారు. మీ కళాత్మక బోధనా శైలి చూడ ముచ్చటగా ఉంది.సహ ఉపాధ్యా యులు, సిబ్బంది సహకారంతో ల్యాబ్ ఆకర్షణీయంగా, విజ్ఞాన వంతంగా తీర్చిదిద్దిన తీరు స్ఫూర్తినిస్తోంది. సైన్స్, మోరల్ వేల్యూస్, జనరల్ నాలెడ్జ్ ప్రతిబింబించేలా ల్యాబ్ ఆర్టికల్ రూపొందించి, నిర్వహిస్తున్న తీరు అభినందనీయమని పేరెంట్స్ అంటున్నారన్నారు.

## పుంగనూరులో పర్యటించిన రాష్ట్ర స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ మంగళవారం పుంగనూరు నందు డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. తర్వాత మున్సిపల్ కార్యాలయం నందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి నియోజకవర్గ మొత్తాన్ని తండ్రి కొడుకులు దోచుకుతున్నారు తప్ప అభివృద్ధి ఏమి చేయలేదన్నారు. చెత్త మీద పన్ను వేసి 23 వేల టన్నుల చెత్తను వదిలేసిన ఘనత మీదేనని, కూటమి ప్రభుత్వం 23 వేల టన్నుల చెత్తను తొలగించిందన ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేసి రాష్ట్రాన్నిఅభివృద్ధి పదం వైపు నడిపిస్తుంటేదాన్ని అడ్డుకునేందుకు ఎంపి మిథున్ రెడ్డి కేంద్రానికి లేఖలు రాస్తున్నారని, మున్సిపాలిటీలో చెత్తను తొలగించే వాహనాలు మూలన పడి ఉన్నాయని వాటిని పట్టించుకోలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, ఎం.ఆర్.ఓ రాము, నియోజకవర్గ ఇన్చార్జ్ చలా రామచంద్రారెడ్డి మండల టిడిపి నాయకులు మాధవరెడ్డి సీనియర్ టిడిపి నాయకులు సివిరెడ్డి, పోలీస్ గిరి, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి శ్రీకాంత్, ఏఎంసీ చైర్మన్ సమితి యాదవ్ క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాకాలలో పలు కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే నాని



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో ఎమ్మెల్యే పులివర్తి నాని మంగళవారం పర్యటించి పలు కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించారు . ముందుగా పాకాల మండలం నేంద్రగుంట గ్రామంలో ప్రవహిస్తున్న స్వర్ణముఖి నదిని స్థానిక నాయకులతో పరిశీలించారు. అనంతరం స్వయంభు వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకుని, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పల్లె పండుగ 2.0 లో భాగంగా పాకాల మండలంలో ఐదు కోట్ల రూపాయలతో 267 మినీ గోకులం షెడ్ల పనులు కు సంబంధించి మొదటిగా జింకల మిట్టలో భూమి పూజ నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని ప్రతి పంచాయతీని అభివృద్ధి వైపు తీసుకెళ్తానని, వైసీపీ పాలనలో నోటు మాటలు తప్ప అభివృద్ధి కనిపించలేదని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధ్యాపకుని తక్షణం తొలగించాలి: ర్యాగింగ్‌కి వ్యతిరేకంగా భారీ ర్యాలీ

**- బాధిత విద్యార్థినీలను రాజీకి రావాలని బెదిరింపులు**

**- ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాల నేతలు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జూనియర్ విద్యార్థులపై సీనియర్ల ర్యాగింగ్‌కు ప్రోత్సహించి, విద్యార్థినుల పట్ల అసభ్యప్రవర్తనకు పాల్పడిన ప్రొఫెసర్ విశ్వనాథరెడ్డిని తక్షణం విధుల నుంచి తొలగించాలని విద్యార్థి సంఘాల ఐక్య వేధిక డిమాండ్ చేశారు ఈ మేరకు వర్సిటీలోని అన్నమయ్య భవన్ ఎదుట ఎస్ఎఫ్ఐ వర్సిటీల కన్వీనర్ అశోక్ అధ్యక్షతన మంగళవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ అధికారులు ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థులను సస్పెండ్ చేయడం, అలాగే ర్యాగింగ్ కు ప్రోత్సాహం ఇచ్చిన ప్రొఫెసర్ నుండి హెచ్ఓడి తొలగించడం, విచారణ కమిటీ నియమించడం శుభపరిణామమన్నారు. అయితే విచారణ కమిటీ నివేదిక పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, తరగతి గదుల్లోని సీసీ కెమెరా ఫుటేజ్లను పరిశీలించి వాటి ఆధారంగా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆ సీసీటీవీ ఫుటేజ్లను విద్యార్థి సంఘాల నాయకులకు చూపించాలని కోరారు. ఇకపై ఏ విభాగంలోనూ ఐసీ క్లాసులు నిర్వహించరాదని, దీనిపై వైస్ ఛాన్సలర్ తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ే ప్రొఫెసర్ విశ్వనాథరెడ్డి దుర్వినియోగాలు, అక్రమాలు గతంలోనే బయటపడ్డాయని, 2022లో ప్రిన్సిపాల్గా ఉన్నప్పుడు మహిళా ఉద్యోగులను వేధించినందుకు ఆయనను తొలగించారని వివరించారు. ఇలాంటి దుర్మార్గ ప్రొఫెసర్ ను ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించాలని ప్రభుత్వం, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ను విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. విద్యార్థి సంఘాలు, పోలీసుల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకోగా, వెస్ట్ సీఐ మురళీమోహన్ జోక్యం చేసుకొని విద్యార్థులను శాంతింప చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ ఎస్వీయు కార్యదర్శి వినోద్, ఎన్.ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి అన్నీ మల్లికార్జున, పిడిఎస్ జిల్లా కార్యదర్శి ఆశ, జిఎన్ఎస్ ఫౌండర్ శివశంకర్ నాయక్ నల్సా జాతీయ అధ్యక్షుడు సుందరరాజు, కలిఎస్ఎఫ్ రాయలసీమ కన్వీనర్ భార్గవ్ సాయిలు, శివ బాలాజీ, కుమార్, జెన్ కిరణ్ దేవీంద్ర పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు యూరియా కార్డులు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధుడు గిరిజనుల ముద్దుబిడ్డ బీర్సా ముండా 150 వజయంతి ఉత్సవాలు సందర్భంగా మూడవ రోజు మేలచ్చూరు గిరిజన కాలనీలో జయంతి ఉత్సవాలు సభను తిరుపతి జిల్లా గిరిజన అధికారి బి రాజు సోము పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజనులు ఉద్దేశించి గిరిజనులకు అన్ని సదుపాయాలు అన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. 15 వతేదీ తిరుపతి గిరిజన భవన్ లో జరిగే బీర్సా ముండా జయంతి ఉత్సవాలకు అందరూ గిరిజనులు హాజరుకావాలన్నారు. పీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు తిరుపతి జిల్లా గిరిజన అధికారి బి రాజు సోము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య ఆధ్వర్యంలో గిరిజన రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ గిరిజనులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

## రోడ్డు ప్రమాద కుటుంబానికి బొజ్జల బృందమ్మ పరామర్శ, ఓదార్పు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం నక్క హరిజనవడకు చెందిన ఉలస సుబ్రహ్మణ్యం, ఉలస రూపేష్, ఇరువురు తండ్రి కొడుకులు పెళ్లకూరు దగ్గర రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ తరఫున వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్. క్లస్టర్ ఇంచార్జ్ పేట బాలాజీ. మూడో వార్డు గోవిందు, శివ, నింద్ర సుధాకర్ రాంబాబు ,రామ్మూర్తి ,బాబు, మనీ, సన్నీ ,గుప్తా విజయ్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాలక్ష్మికి డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్సిటీలోని ఎన్.విశాలక్ష్మికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె హోమ్ సైన్స్ విభాగంలో "ఎఫెక్ట్ ఆఫ్ సప్లిమెంటేషన్ విత్ ఐరన్ రిచ్ ప్రొడక్ట్సటు కంబాట్ ఎనీమియా అమాంగ్ అడోల్ సెంట్ గర్ల్స్"అనే అంశం పైన డాక్టర్ వి. బిందు పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ఇందుకుగాను ఎన్.విశాలక్ష్మి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## బిజెపి ఇంటింటా స్వదేశీ కరపత్రాలు పంపిణీ



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో భారతీయ జనతా పార్టీ ప్రవాస పర్యటనలో భాగంగా మంగళవారం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంట స్వదేశీ కరపత్రాలు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు పట్టణంలోని పలు వీధుల్లో ప్రతి ఇంట స్వదేశీ కరపత్రాలు, స్టిక్కర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణ బిజెపి అధ్యక్షులు పిరాజశేఖర్ రెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు అమరావతి రామయ్య, పుట్టు వీరయ్య కంట్రాతి సుందర్ రావు, సూరిబాబు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కుమారస్వామికి విశేష పూజలు



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా పట్టణంలోని విజ్ఞాన గిరిపై వెలసిన సుబ్రహ్మణ్యస్వామికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కరుణ గురుకుల్ ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ అభిషేకాలు నిర్వహించారు. విశేష అలంకరణలు చేశారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

# ఎస్వీ వైద్య కళాశాలలో అరుదైన శస్త్ర చికిత్స



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎస్వీ వైద్య కళాశాల ప్రసూతి ఆసుపత్రి నందు మంగళవారం అరుదైన శస్త్రచికిత్స చేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీలాదేవి, ప్రొఫెసర్ డాక్టర్ అరుణ బృందం తెలిపారు,33 సంవత్సరాల వయసు కలిగిన మహిళకు నాలుగు సంవత్సరాలుగా గర్భ సంచి నందు 28ఐ 28 సెంటిమీటర్ల కణితి తో అధిక రక్త స్రావం అయి రక్త హీనత తో బాధ పడుతూ తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో నందు చేరారు. ఆమెకు అన్ని రకములైన వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన రక్తము ఎక్కించి శస్త్రచికిత్స నిర్వహించారు మత్తు డాక్టర్ల సహకారంతో, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీల దేవి , ప్రొఫెసర్ డాక్టర్ అరుణ,డాక్టర్ ఉమాదేవి, అతి క్లిష్టమైన శస్త్ర చికిత్స నిర్వహించి, గర్భ సంచి లోని కణితి ని మాత్రమే తొలగించి, గర్భసంచికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, కాపాడి ఆమెకు భవిష్యత్తు లో మళ్లీ పిల్లలు కలిగే భాగ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా అదనపు వైద్య విద్య సంచాలకులు ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు, ఈ అరుదైన శాస్త్ర చికిత్స చేసిన బృందాన్ని అభినందించారు, ఇలాంటి శాస్త్ర చికిత్సలు పేద రోగులకు మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని మనం అందించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్ లో నిర్వహిస్తే లక్షలాది రూపాయలు ఖర్చు అయే ఈ అరుదైన శస్త్ర చికిత్సను ప్రభుత్వ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచితంగా నిర్వహించడం జరిగిందని ఈ శస్త్రచికిత్సలో ముఖ్య పాత్ర వహించినటువంటి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీలదేవి, ప్రొఫెసర్ డాక్టర్ అరుణ, జనరల్ సర్జన్ డాక్టర్ మధుసూదన్, యూరాలజిస్ట్ డాక్టర్ విజయ్ భాస్కర్ ,వైద్య బృందానికి ఆమె భర్త బంధువర్గం కృతజ్ఞతలు తెలిపారు.



## అంతిమయాత్రకు ఎన్ని కష్టాలో..

### రోడ్డు ఏర్పాటు చేయాలంటూ కొత్తకన్నలి గ్రామస్తుల ఆవేదన

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి పంచాయతీ కొత్త కన్నలి గ్రామ సమీపంలో స్మశాన వాటిక వర్షపు నీరు చేరి చెరువు లాగా మారింది. దీంతో ఎవరైనా మరణిస్తే ఇక్కడ అంతిమయాత్ర చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రతికినన్నాళ్లు కష్టాలు తప్ప లేదంటే మరణించిన తర్వాత కూడా భౌతికకాయాన్ని పూడ్చడానికి కష్టాలు తప్పడం లేదంటూ గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఈ స్మశానం రోడ్డుకి కింద ఉండడంతో వర్షం వస్తే మొత్తం నీటితో నిండిపోతుంది. ఆదివారం గ్రామంలో ఒక వ్యక్తి మృతి చెందితే వారిని పూడ్చడానికి గ్రామస్తులు ఇబ్బందులు ఎదు ర్కొన్నారు. కొత్త కన్నలి సమీపంలో ఎస్టీ కాలనీ వద్ద విశ్వ బ్రాహ్మణులకు సంబంధించిన స్మశానం పూర్తిగా వర్షపు నీటితో నిండిపోయి ఉంది. అధికారులు స్పందించి స్మశాన వాటికలను బాగు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.




## వన్ హెల్త్ వీక్ బ్యానర్ ఆవిష్కరణ

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** వన్ హెల్త్ వారోత్సవాలు సందర్భముగా వన్ హెల్త్ వీక్ 2025 బ్యానర్ ను స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు మంగళవారం సాయంత్రం డి ఎమ్ అండ్ హెచ్ ఓ డా, బాలకృష్ణ నాయక్, డి ఎస్ ఓ, డా జితేంద్ర తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన్ హెల్త్ వీక్ -2025 కార్యక్రమం నవంబర్ 3 వ తేది నుండి 9 వ తేది వరకు జరుగుతుందని సదరు కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై వ్యక్తిగత ఆరోగ్యాన్ని, జంతు ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడటానికి కృషి చేయాలని మానవుల జంతువుల పర్యావరణం ఆరోగ్యం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని, పర్యావరణ మార్పులు, జంతువుల నుండి మనుషులకు వ్యాపించే వ్యాధులు వంటి సవాళ్లను ఎదుర్కోవటానికి వన్ హెల్త్ వీక్ -2025 కార్యక్రమం పై మారు మూల గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించ టమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్బరాజు, సూపర్వైజర్ ప్రసాద్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే లబ్ధిదారులకు టిడ్కో గృహాలు

## ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** త్వరలో 528 టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించనున్నామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలో పుత్తూరు రోడ్డు సాంబయ్య కండ్రిగ నుండి ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రారంభించారు. రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత ఇతర ప్రజా ప్రతినిధులుతో కలిసి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తూరు నగర సమగ్ర అభివృద్ధి కోసం వేగంగా పనులు చేస్తున్నట్లు చెప్పారు. నగరవాసులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.



**టిడ్కో గృహాల పరిశీలన**

నగరపాలక పరిధిలో పూనేపల్లి వద్ద నిర్మించిన టిట్కో గృహ సముదాయాలను మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పరిశీలించారు. మొత్తం ఏ, బి, సి బ్లాక్ లో ఎన్ని గృహాలు పూర్తి చేశారు? ఇంకా పెండింగ్ పనులు ఏం చేయాలి అనే అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. మూడు బ్లాకుల పరిధిలో పూర్తిస్థాయిలో సిద్ధం చేసిన 528 గృహాలను లబ్ధిదారులకు అందించడానికి సిద్ధం చేసినట్లు అధికారులు వివరించారు. ఎ బ్లాక్ లో 240, బి బ్లాక్ లో 144, సీ బ్లాక్లో 46 గృహాలను లబ్ధిదారులకు అందించనున్నట్లు చెప్పారు. సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా గృహాలను పరిశీలించారు. అప్రోచ్ రోడ్డులో మూడు రోజుల్లో పూర్తి చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారు లను ఆదేశించారు. స్థానికుల వినతి మేరకు తాగునీటి సమస్య పరిష్కరించం దుకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, టిడ్కో ఈఈ దేవిక, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.



# తిరుమల బాలాజీ నగర్ ఇళ్లకు స్లాబ్‌లు వేయించాలి

## టీటీడీ ఈవోను కలసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుమలలోని ఆర్బిసి సెంటర్ లో నివసిస్తున్న వారికి బాలాజీ నగర్ లో నివాసం కల్పించాలని టిటిడి ఈఓ ఏకే సింఘాల్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. టిటిడి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌లో ఈఓ అనీల్ కుమార్ సింఘాల్‌తో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సమావేశమయ్యారు. వివిధ అంశాలపై ఆయనతో ఎమ్మెల్యే చర్చించారు. తిరుమలలోని ఆర్బిసి సెంటర్ లో నివసిస్తున్న 84 మందిని తిరుపతికి తరించాలని చేస్తున్న ప్రయత్నాన్ని మానుకుని బాలాజీనగర్ లో నివాసం కల్పించాలని ఈఓ ను ఎమ్మెల్యే కోరారు. 1973లో టిటిడికి సహకరించిన ఆర్బిసి సెంటర్ నిర్వాసితులకు తిరుమలలోనే నివాసం కల్పించడం సముచితమని ఆయన అన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యేగా మెగాస్టార్ చిరంజీవి బాలాజీనగర్ వాసుల ఇళ్లకు స్లాబ్ వేయిస్తామని ఇచ్చిన హామీని గత ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ఇచ్చారని ఆ హామీని త్వరగా నెరవేర్చాలని ఆయన ఈఓ ను కోరారు. అలాగే శ్రీ వెంకటేశ్వర నాట్యకలపరిషత్ రెన్యువల్ చేయడంతో పాటు ఏటా నాటకాల ప్రదర్శనకి కేటాయించే మొత్తాన్ని విడుదల చేయాలని ఆయన ఈఓ ను కోరారు. శ్రీ వకుళమాత అన్నదాన ట్రస్టు లో పనిచేస్తున్న కార్మికులకు టైమ్ స్కేల్, లడ్డు కార్డు, శ్రీవారి దర్శనం కల్పించాలని ఈఓ ను ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలను సానుకూలంగా పరికరిస్తామని ఈఓ అన్నారు. ఈవో ను కలసిన వారిలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ, జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, గీతం విద్యాసంస్థల చైర్మన్ వెంకటేశ్వర్లు, టీటీడీ మాజీ డిప్యూటీ ఈవో చిన్నంగారి రమణ, రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నైనార్ శ్రీనివాసులు లు ఉన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వీ, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

వివిధ దినపత్రికల్లో పని చేసిన వెంకటరమణ అనారోగ్యంతో మృతి 04సీటీఆర్09

కార్వేటినగరం (మేజర్ న్యూస్): కార్వేటినగరం మేజర్ పంచాయతీ వారపు సంత సమీపంలో కాపురమున్న వెంకటరమణ వివిధ దినపత్రికలో పనిచేస్తూ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఇతను పట్ల మండలంలో తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన పార్టీ నాయకులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు అనంతరం మండలంలో పనిచేస్తున్న విలేకరుల బృందం వెళ్లి మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఇతను చేసిన సేవలను కొనియాడారు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు.

## చెకుముకి సైన్స్ సంబరాలలో ప్రథమ బహుమతి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** జన విజ్ఞాన వేదిక 35వ చెకుముకి సైన్స్ సంబరాలు మండల స్థాయిలో నిర్వహించిన పరీక్షలలో స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. మండల స్థాయిలో 13 ఉన్నత పాఠశాలలో పాల్గొనగా శ్రీ లక్ష్మీనరసింహ హై స్కూల్ విద్యార్థులు సుజన శ్రీ, పదవ తరగతి ,దివ్య 9వ తరగతి, దర్శిత 8వ తరగతి విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి మండల విద్యాశాఖ అధికారులు ఏం విజయకుమార్, మనోజ్ కుమార్ చేతులు మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీయడానికి చెకుముకి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. డైరెక్టర్లు జీ ధనంజయ రెడ్డి, ఎస్ వెంకటేష్ ,ఏ పురుషోత్తం పిల్లలని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కన్వీనర్ వేణుగోపాల్ , హై స్కూల్ హెచ్ఎం లత, సైన్స్ టీచర్ అను, అధ్యాపక బృందం రాజశేఖర్, పృథ్వి పాల్గొన్నారు.

## కత్తిరి పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థికి ఉత్తమ అవార్డు

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** గంగాధర నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం స్థాయిలో పోటీలలో కత్తెరపల్లి విద్యార్థిని శశిర భారత రాజ్యాంగ దినోత్సవం నవంబరు 26 కి గుర్తుగా గంగాధర నెల్లూరు అసెంబ్లీ స్థాయిలో భారత రాజ్యాంగంపై నిర్వహించిన పోటీల్లో నిర్వహించగా, ఈ పోటీలలో కార్వేటినగరం మండలంలోని కత్తెరపల్లి హైస్కూల్ విద్యార్థిని . శశిర ప్రథమ స్థానంలో నిలిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అసెంబ్లీలో పాల్గొననున్నారు. కత్తెరపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చంగల్ రాజు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాసులు గీతా అందరూ ఉపాధ్యాయులు విద్యార్థిని శశిర ను అభినందించారు.



## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాలు సేకరణ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కుట్రలో భాగంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో భాగంగా నేడు శ్రీకాళహస్తి పట్టణంలో శ్రీకాళహస్తి వైయస్సార్ పార్టీ నేత మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైస్సార్సీపీ పార్టీ అధికారం ఉన్నపుడు ప్రజలకు ఇంటి వద్దకే సేవలు అందించడనికి వాలంటీర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలు సచివాలయం చుట్టూ తిరిగి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం విద్య వైద్యాన్ని వ్యాపారం చేస్తు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటికరణ చేస్తూ పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయకూడదని ఈనెల 11వ తేది శ్రీకాళహస్తిలో ర్యాలీ చేస్తారని ఈ ర్యాలీకి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పగడాల రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, ఉత్తరాజి సర్వణ కుమార్, అంజూరు వెంకటేష్ బాబు, ఆశ కిరణ్, శ్రీవారి సురేష్, ఆర్ట్ మణి, పమంజి సురేష్, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి,కంట ఉదయ్ కుమార్, కోళ్లూరు హరినాయుడు, గోరా,పఠాన్ ఫరీద్, తీగల చిన్న,మున్నా రాయల్, పసల కృష్ణయ్య, రామచంద్రారెడ్డి, లీల, పెరుమాళ్ చౌదరి, పాలమంగళం రవి,ఆర్కాట్ ముత్తు,ముని కృష్ణారెడ్డి, జూమ్లేషా, లక్కమనేని కృష్ణ, పంతులు, కళ్యాణ్, బాలిశెట్టి శేఖర్, భాస్కర్ ముదిరాజ్, డాక్టర్ శంకర్,కంచి గురవయ్య, శివకుమార్ యాదవ్, గంగాధరం, బంగారు దిలీప్, ఫజల్, మహబూబ్ బాషా, ఆరిఫ్, బాబు, అస్లాం, సాదిక్, శంకర్,చిందేపల్లి మధు, సాగిరాభి, షర్మిల ఠాగూర్, సునీత సింగ్, హిమ బిందు, కాణిపాకం సురేష్, మణి, షరీఫ్ ,అట్లా రమేష్ ,టైలర్ శ్రీను, టైలర్ రాము, వేణుగోపాల్, మనీ, జీవీకే రెడ్డి,జయ కృష్ణ రెడ్డి, కుమార్, యానాదయ్య, షఫీ, బాల గౌడ్, సుధీర్, మణి, గంగాధరం, బాల మేస్త్రి,బావాజీ, శంకర్ రెడ్డి, మునిబత్తయ్య, ప్రసాద్ మేస్త్రి, మైలాపూర్ లోకి, యుగంధర్, జొన్నలగడ్డ రవి, సతీష్, దినేష్, బుగ్గ హరి, ప్రసాద్, సురేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మంగళవారం వెదురుకుప్పం మండలం ధర్మా చెరువు గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జడ్పీటీసీ సుకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు మాజీడిప్యూటీ సీఎం నారాయణస్వామి, జీడి నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కృపా లక్ష్మి ఆదేశాల మేరకు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జడ్పిటిసి చలం పాలెం సుకుమార్ తెలిపారు.. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జన విజ్ఞాన వేదిక చెకుముకి సంబరాలు

**– జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మొదటి స్థానం**



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలలు రెండు ప్రైవేటు పాఠశాలలు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పరీక్షలను ప్రధానోపాధ్యాయులు శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పరీక్షల్లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో రాణించడమైనది 10వ తరగతిలో జోష్ణరాణి, 9వ తరగతిలో లక్ష్యజ్ఞ, 8వ తరగతి నుండి యోషిత యోషిత జిల్లా స్థాయి చెకుముకి పోటీలకుగెలుపొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల్లోని విజ్ఞానాన్ని వెలికితీయడానికి తోడ్పడుతుందని తెలియజేసిరి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మండల విద్యాశాఖ అధికారులు విజయకుమార్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సమాజంలోని మూఢనమ్మకాలను రూపుమాపడానికి ఆవిర్భవించినటువంటి స్వచ్ఛంద సంస్థ విద్యార్థి దశలోనే పిల్లలలో మూఢనమ్మకాలను నివారించడం కొరకు పాఠశాల స్థాయిలో ఇలాంటి పోటీ పరీక్షలను నిర్వహించి విద్యార్థులలో సైన్స్ పట్ల మక్కువ పెంపొందించడం కొరకు చెకుముకి సంబరాలని నిర్వహించడం సంతోషమని తెలియపరచరి. చెకుముకి అనగా రెండు రాళ్ళను రాపాడించి ఆదిమానవుడు నిప్పును కనుగొని విజ్ఞానాన్ని పొందిన విధంగా పిల్లలలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించే ఇలాంటి పోటీ పరీక్షల్లో పిల్లలు జ్ఞానాన్ని పొందడానికి అవకాశం కలుగుతుందని తెలియజేసిరి... ఈ కార్యక్రమమును జన విజ్ఞాన వేదిక కన్వీనర్ వేణుగోపాల్ మరియు మండల కార్యదర్శి సుబ్రహ్మణ్యం ఉన్నత పాఠశాల నుండి సైన్స్ ఉపాధ్యాయులు భారతి, రాజేంద్ర, రామ్మోహన్, చిత్ర, సరిత, గీత, వరలక్ష్మి, కస్తూరి, గురుమూర్తి,రాములు, పురుషోత్తం, రీటా వేణుగోపాల్,కన్నయ్య, శశికపూర్, మునీంద్ర వేణుగోపాల్ రెడ్డి,,ఓ రవి, కోమలేశ్వరి, జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో ఎంజీఎం స్కూల్ విద్యార్థిని విజయం

**– ఎంజీఎం డైరెక్టర్ గుడ్లూరు మయూర్**

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: పుదిచ్చేరిలో జరిగిన సెకండ్ డ్రీమ్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో శ్రీకాళహస్తి ఎంజీఎం స్కూల్ విద్యార్థిని ఈ.క్యాతి శ్రీ 6 వ క్లాస్ జాతీయస్థాయి కరాటే పోటీలలో పాల్గొని అండర్ 14 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి సెకండ్ ప్రైజ్ గెలుపొందింది. సిల్వర్ మెడల్ సాధించిన ఈ క్యాతి శ్రీని ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ అభినందిస్తూ ముందు




ముందు మరెన్నో మెడల్స్ సాధించాలని ఈ సందర్భంగా కొనియాడారు. విద్యార్థినీ, విద్యార్థులను విద్యార్థి దశ నుండి ఒక గోల్ మీద తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే పిల్లలు పట్టుదలతో మరిన్ని విజయాలను అధిరోహిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, ఎంజిఎం స్కూల్ హెడ్మాస్టర్ ఈ. ముని రత్నం నాయుడు పాల్గొన్నారు.



# వేడుకగా జిల్లా యువజన ఉత్సవ పోటీలు

### స్వామి వివేకానందను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వివేకానంద స్వామి జయంతి ఉత్సావాలు సందర్భంగా జిల్లా స్థాయిలలో యువజనోత్సవాలు ఎల్ఐసి రోడ్డులోని ఎమరాల్డ్ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరై నేటి యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. సాంప్రదాయ కళలను భావితరాల వారికి అందించాలని, క్రీడల పట్ల అసక్తి పెంచుకోవాలని తెలియజేశారు. సెట్విన్ సీఈవో డాక్టర్ పి యశ్వంత్ మాట్లాడుతూ యువజనోత్సనాలు నేటి యువతి, యువకులకు నైతిక విలువలు పెంచేందుకు దోహదపడతాయని, విభన్న సంస్కృతి, సాంప్రదాయాలు పట్ల ఆసక్తి పెరుగుతాయి అని, వీటిని ఆచరించి స్వామి వికేకానంద సందేశాలను పాటించాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.బాలనాయక్ మాట్లాడుతూయువజనోత్సవాలలో పాల్గొన్న యువత క్రీడల పట్ల కలలపట్ల ఆసక్తి పెంచుకొని సమాజ వేషాభివృద్ధి నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువజన సర్వీసుల శాఖ వారు నిర్వహిస్తున్న యువజనోత్సవాలు యువతి యువకులు సమిష్ఠ భాధ్యతతో, సామాజిక స్వహతోను నాయకత్వ లక్షణాలను పెంచుకోవాలి అని తెలియజేసారు. జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ ఎ.రవి కుమార్ మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో పంచ్ డైలాగులుపై ఉన్న ఆసక్తి స్వామి వివేకానందపై లేదని, ఆయన ఇచ్చిన సందేశాలను గుర్తుపెట్టుకుని సామాజిక సేవలో దేశ నిర్మాణంలో లక్ష్యసాధనలో అంకితభావంతో ముందుకు సాగాలని ఆకాంపించారు.

**ప్రతిభ చూపిన ఎస్వీడబ్ల్యు విద్యార్థులు...**

సెట్విన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజనోత్సవ పోటీలలో పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినిలు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా వివిధ కళాశాల నుంచి గ్రూప్ డాన్స్ కథా రచనల పోటీ, కవిత్వ రచనల పోటీ వివిధ విభాగాల్లో అన్నింటిలో గెలుపొంది ఓవరాల్ ఛాంపియన్ షిప్ ని గెలుచుకొని డిసెంబర్ నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గ్రూప్ డాన్స్ జానపద నృత్యం నరసింహస్వామి వృత్తాంతం పైన జిల్లా స్థాయిలో ప్రధమ స్థానం గెలుచుకోగా అదేవిధంగా గ్రూప్ పాట జానపద పాటల్లో రైతు గురించి రెండో స్థానంలో నిలిచారు. గ్రూప్ డాన్స్ గళ్ళు గజ్జల బండిని మరో జానపద నృత్యంతో మూడో స్థానంలో నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థినులను అధ్యాపకులు అధ్యాపకులు ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమరాల్డ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ మునిరత్నం, ఎస్వియూ కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# చోళరాజుల కాలంనాటి శివాలయ పునర్నిర్మాణానికి నాంది



**నగరి మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం, చిన్నల్లూరు గ్రామంలో చోళరాజుల కాలం నాటి శివాలయం శిథిలమైనది. ఈ నేపథ్యం లో సోమవారం నాడు శ్రీ గీతామందిర ఆశ్రమ పీఠాధిపతి శ్రీ పుండరీక వరదానంద స్వామి సూ చన మేరకు విశేషపూజలు నిర్వహించి శివలిం గాన్ని వెలికి తీశారు. త్వరలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని గ్రామస్థులు తెలిపారు. శివుని దర్శించుటకు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తరలి వచ్చారు

# కార్తీక పౌర్ణమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాల్లో పటిష్ట భద్రతా చర్యలు



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** కార్తీక పౌర్ణమి దినోత్సవం సందర్భంగా నేడు తిరుపతి జిల్లా పరిధిలోని ప్రముఖ శివాలయాలు, పవిత్ర స్థలాలు శ్రీకాళహస్తి, కపిలతీర్థం, చంద్రగిరి ముక్కోటి,తలకోన, గుడిమల్లం, నారాయణవనం, కైలాస్ కోన, సదాశివకోన, సురుటుపల్లి తదితర ప్రాంతాల్లోకూడా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో, తిరుపతి జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా చర్యలను చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్. మాట్లాడుతు భక్తుల భద్రత, సౌకర్యం దృష్ట్యా అన్ని సబ్‌డివిజన్‌ల పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఆలయాల వద్ద పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు. రద్దీ అధికంగా ఉన్న ప్రదేశాల్లో క్యూలైన్ వ్యవస్థలు, పార్కింగ్ సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ అంశాలను సమగ్రంగా పర్యవేక్షించాలన్నారు భక్తులు ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా క్యూలైన్‌లు ఎటువంటి ఆటంకం లేకుండా ఉండేలా,మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, అలాగే అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కామన్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేయాలని,ఉదయం నుండి నిరంతర పహారాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఏవైనా అసాంఘిక చర్యలు, అనుచిత ప్రవర్తన చోటు చేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయాల్లో ప్రజలు సహనం పాటించి, పోలీస్ సూచనలు పాటించడం ద్వారా దర్శన కార్యక్రమాలు సాఫీగా కొనసాగించేందుకు సహకరించాలి అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. “భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరూ స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# జిల్లాలో కార్పొరేట్ సెలూన్ షాపులను రద్దు చేయాలి...

### జిల్లా కలెక్టర్ ను కలసిన నాయి బ్రాహ్మణ సంఘం నేతలు..

**తిరుపతి, మేజర్ న్యూస్ :** జిల్లాలోని కార్పొరేట్ సెలూన్ షాపుల లైసెన్సులను రద్దు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు రాష్ట్ర ధన్వంతరి నాయి బ్రాహ్మణ సేవా సంఘం కన్వీనర్ సిబ్యాల సుధాకర్, తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సహదేవ జయకుమార్, సంఘం ప్రతినిధులు కలసి వినతిపత్రం సమర్పించారు. కార్పొరేట్ సెలూన్ షాపులకు వ్యతిరేకంగా మంగళవారం తిరుపతి పురవీధుల గుండా ర్యాలీగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సహదేవ జయకుమార్ ఆధ్వర్యంలో చేరుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ను నాయి బ్రాహ్మణ సంఘం నేతలు కలిసి కార్పొరేట్ సెలూన్ షాపులను రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అనంతరం సంఘం రాష్ట్ర కన్వీనర్ సిబ్యాల సుధాకర్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల పార్టీ బుజ్జి బాబు, నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సహదేవ జయకుమార్ లు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల అనాదిగా వస్తున్న కులవృత్తిని ఇతర కులాలకు చెందిన కార్పొరేట్ కడుపులో కొట్టే విధంగా సెలూన్ షాపులు నిర్వహించడం దారుణమని చెప్పారు. నాయి బ్రాహ్మణ కులస్తులకు కులవృత్తిని పేటెంట్ హక్కుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో తీసుకురావాలని డిమాండ్ చేశారు. తమ కులాన్ని అడ్డుపెట్టుకొని ఇతర కులాలకు చెందిన కార్పొరేట్ పెద్దలు సెలూన్ షాపులను నిర్వహిస్తున్నారని వాటిని వెంటనే రద్దు చేయాలని



కోరారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 3750 సెలూన్ షాపులపై ఆధారపడి నాయి బ్రాహ్మణులు కుటుంబ పోషణ కొనసాగిస్తున్నారని తెలిపారు. వివిధ సంస్థల పేర్లతో కార్పొరేట్ సెలూన్ షాపులను, బ్యూటీ పార్లర్లు, స్పా వంటి పేర్లతో తమ కడుపులు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులవృత్తిని దోచుకుంటూ తమను తమ కుటుంబాలను వీధులు పాలు చేసే విధంగా కార్పొరేట్ సెలూన్ షాపుల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని 50 శాతం మందికి పైగా నాయి బ్రాహ్మణులు కార్పొరేట్ సెలూన్ల ధాటికి మా సెలూన్ షాపులు జరగక కుటుంబాలతో వీధులపాలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి నాయి బ్రాహ్మణుల కులవృత్తిని నాయి బ్రాహ్మణులకే చెందేలా పేటెంట్ హక్కు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పాటు జిల్లా కలెక్టర్ ను కలసి విన్నవించడం జరిగిందని చెప్పారు. ఈ ర్యాలీలో తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి గల్లా దాము, కోశాధికారి ఉప్పలపాటి శివయ్య, గౌరవ అధ్యక్షులు వడ్లమూరి కమల్, న్యాయవాది రామనారాయణ, గుండ్లూరు మహేష్ మణి, రవి, చలపతి, సురేష్, మంజునాథ తిరుపతి నగరంలోని నాయిబ్రాహ్మణులంతా భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బినామీలకు కట్టబెట్టేందుకే ప్రైవేటీకరణ : మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** బినామీలకు కట్టబెట్టేందుకే ప్రైవేటీకరణ చేస్తున్నారని కూటమి ప్రభుత్వానికి పాలన చేతకాక వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న అసమర్థ కూటమి ప్రభుత్వాన్ని కోటి సంతకాల కార్యక్రమం ద్వారా నిలదీద్దామంటూ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మంగళవారం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని 10,11వార్డుల్లో మాజీ ఎమ్మెల్యే కిలివేటి



సంజీవయ్య కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు చేస్తున్న కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం స్థానిక వైసీపీ నాయకులతో కలిసి నాయుడుపేట మున్సిపాలిటీలోని 10,11 వార్డుల్లో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య,విద్య ను దూరం చేసే కుట్రకు కూటమి సర్కార్ తెరలేపిందని ఈ కుట్రను కోటి సంతకాలతో తిప్పి కొట్టాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి,నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక,మున్సిపల్ కౌన్సిలర్లు, పాపా రెడ్డి చంద్రారెడ్డి,దారా రవి,పాలేటి నాగార్జున, చదల వాడ కుమార్, వైసీపీ నాయకులు నాగిరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి,నాగిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,బైనా మల్లికార్జున్ రెడ్డి, పేర్నాటి రాహుల్,షేక్ రహంతుల్లా,పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# వీధి వర్తక వ్యాపారస్తులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వీధి వర్తక వ్యాపార సంఘం జిల్లా సమావేశం శ్రీకాళహస్తిలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి కే రాధాకృష్ణన్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి వర్తక వ్యాపారులు అనేక కష్టాలకు వచ్చి వ్యాపారం చేస్తున్నారని నాణ్యమైన సరుకులను ప్రజలకు అందించడంలో వారి పాత్ర చాలా కీలకమైందని ఆకుకూరలు కూరగాయలు పండ్లు తినుబండారాలు రకరకాలు ఆహారాన్ని రకరకాలు ఆహార పదార్థాలను స్థానికులకు యాత్రికులకు అందించడంలో వీధి వర్తక వ్యాపారస్తులు విశేషమైన కృషి చేస్తున్నారని అయినా వీధి వటక వ్యాపారస్తులపై అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఒకవైపు మునిసిపల్ కార్పొరేషన్, అధికారులు మరోవైపు ట్రాఫిక్ పోలీసులు ఎక్కడ పెట్టుకోరాదు అక్కడ పెట్టుకోరాదు ఫుట్పాత్ పైన పెట్టుకున్నావు అని రకరకాలుగా ఇబ్బందులు పెడుతూ కేసులు రాస్తున్నారని, సంపాదించిన సంపాదన మొత్తం కేసులు కు చెల్లించడానికి సరిపోతుందని జీవనం సాగించడం చాలా కష్టమవుతుందని ఇవన్నీ చూసిన ఏఐటీయూసీ అనుబంధ వీధి వర్తక వ్యాపార సంఘం కార్మికులందరినీ సమీకరించి వీరందరికీ సంక్షేమ చట్టం సాధించి పెట్టడం కోసం పోరాటానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. వీధి బతక వ్యాపారస్తులు అందరూ ఐక్యంగా కదిరి ఎర్రజెండా ఏఐటియుసి అండతో పోరాటాలు సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని వారు అన్నారు. వీధి వర్తక వ్యాపార సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్



శివకుమార్ మాట్లాడుతూ మునిసిపల్ అధికారులు మెప్మా ఆర్పి అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని అయితే అధికార పార్టీ నాయకులు కనుసన్నలలో గతంలో ప్రస్తుతం సర్వే నిర్వహించబడుతోందని తెలిపారు. వ్యాపారం చేయని వారు కూడా సర్వేలు నమోదు అవుతున్నారని అందువల్ల బ్యాంకు రుణాలు నిజమైన లబ్ధిదారులకు కాకుండా ఇతరులకు అందుతున్నాయని. అందుకు రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుట్టడానికి సంఘం ప్రయత్నం చేస్తుందని అప్పటివరకు అందరిని ఐక్యపరచటం కార్మికులను కలుసుకుందాం సమస్యలు తెలుసుకుందాం అని తెలిపారు. అధికారులను కలుద్దాం సమస్యలు పరిష్కారానికి కృషి చేద్దాం వీధి వర్తక వ్యాపారస్తులను ఐక్యపరుద్దాం సంక్షేమ చట్ట సాధనకు నడుం బెగిద్దాం అంటూ పలు నినాదాలతో కార్మికులను కలిసి ఎందుకు ప్రణాళిక ఈ సమావేశంలో రూపకల్పన జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు జనార్ధన్ అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో మురళి, శ్రీనివాసులు, శ్యామ్ కుమార్, నరసింహులు, మునేంద్ర చారులత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు పట్టవా మంత్రి లోకేష్




- విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయి
- మెడికల్ కళాశాల పీపీపీ విధానాన్ని రద్దు చేయాలి
- పెండింగ్లో ఉన్న రూ.6400 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల చేయాలి
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తిరుపతి 14వ రోజు బస్సు జాత

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యాసంస్థలు పట్టించుకోకుండా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విదేశాలకు వెళుతున్నది తప్ప సమస్యలను పట్టించుకోవడంలేదని విద్యార్థి సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు యాత్ర 14వ రోజు తిరుపతికి చేరుకుంది. ఈ మేరకు మంగళవారం కోమల రెడ్డి సర్కిల్ న్యూ బాలాజీ కాలనీ నందు రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి అధ్యక్షతన బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ సభలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి కే శివారెడ్డి, ఏఐఎస్ఎఫ్ తమిళనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వలరాజు, నాసర్ జి, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు కుల్లాయి స్వామి నాగభూషణం, వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, ఉదయ్ కుమార్, ఆంధ్ర యూనివర్సిటీ కార్యదర్శి అభి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, వైయస్సార్ విద్యార్థి విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కిషోర్ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల సమయంలో విద్యార్థులకు అనేక హామీ ఇచ్చి మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీ ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని కూటమి ప్రభుత్వం పైన మండిపడ్డారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెల రోజుల్లో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.6400 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ ఆ హామీ దాదాపు ఒకటిన్నర సంవత్సరం ప్రభుత్వ పరిపాలన పూర్తవుతున్నా నేటికీ కేవలం హామీగానే మిగిలిపోయిందని మండిపడ్డారు. రాష్ట్రంలో గత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేసిందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గగ్గోలు పెట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత 100% మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేసున్నారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన వసతులు లేక సరైన ఆహారం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలు కూలిపోయిన చరిత్ర రాష్ట్రంలో ఉందని గుర్తు చేశారు. నేడు కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలు పరిష్కరించకపోతే కూటమి ప్రభుత్వాన్ని కూలగొట్టేందుకు విద్యార్థులు అగ్ర భాగాన నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతపురంలో ఈనెల 12వ తేదీ ముగింపు సభ నిర్వహిస్తామని ఈ సభ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి న్యాయం చేయకుండా రాష్ట్రానికి నేనే ముఖ్యమంత్రి అన్నట్టు విదేశాలు తిరుగుతూ విద్యారంగాన్ని పూర్తిగా నీరుగారిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నల్సా స్థాపకులు సుందర్ రాజ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ హరికృష్ణ, మోహన్ నగర నాయకులు వినయ్, విష్ణు, సురేష్, సుబ్బు, వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు చంగల్ రెడ్డి, శేషారెడ్డి, వినోద్, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# చిట్టేడులో కోటి సంతకాల సేకరణ

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ మేరుగ మురళికు ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు



**కోట, మేజర్ న్యూస్** రాష్ట్ర కార్యదర్శి కొడవలూరు ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో కోట మండలంలోని చిట్టేడు, పూనుగుంటపాలెం, మద్దా లి, కేశవరం గ్రామాల్లో ఘనంగా కోటి సంతకాల కార్యక్రమం జరి గింది. ఈ సభ లకు పలు గ్రామాల నుండి స్వచ్ఛందంగా వైయస్సార్ సిపి కార్యకర్తలు ప్రజలు తరలివ చ్చారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొడవలూరు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు సంతోషంగా ఆరోగ్యం పట్ల విద్య పట్ల జీవించే వారిని గుర్తు చేశారు, తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వైద్యానికి ఆయన పరిపాల పెద్దపీట వేశారన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో వైద్యం అనేది అందని ద్రాక్ష లాగా తయారయిందని అన్నారు. ప్రైవేటు పరం చేయడం అనేది స్వార్థపూరిత లాభా దాయకరమైనటువంటి వ్యాపారం లాంటిదని అన్నారు. ఎమ్మెల్సీ మేరుగ మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యం విషయంలో ప్రభుత్వ కళాశాలలను పి 4 విధానంతో ప్రవేట్ పరం చేస్తున్నారు అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతి జిల్లాలో ప్రభుత్వ కళాశాల ఉండాలి అని, తద్వారా వైద్యశాల ద్వారా మంచి వైద్యం, ఉద్యోగాలు కల్పించాలని సంక ల్పించి తీసుకువస్తే, దానికి తూట్లు పొడుస్తూ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్న సందర్భంగా, ఎదుర్కొనేందుకే ఇంకోటి సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని తెలియజేశారు. జరుగుతున్న దాడులను తిప్పికొట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మో హన్ రెడ్డి డిజిటల్ బుక్ అనే యాప్ ద్వారా నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రఘురామయ్య మాట్లాడుతూ మా చిట్టే డు పంచాయతీలో 500 సంతకాలు ఇప్పటికీ సేకరించి ఉన్నావు ఇంకొ క 500 సంతకాలు సేకరించి మేరీ మురళికి అందజేస్తాము అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అంజమ్మ, జడ్పిటిసి దాసరి కోటయ్య, పలగాటి సంపత్ రెడ్డి,పరంధాం రెడ్డి, దేవా రెడ్డి నాగూర్ రెడ్డి, సిద్దవరం సొసైటీ మాజీ చైర్మన్ సన్నా రెడ్డి చెంచు రాఘవరెడ్డి, నేదురుమల్లి హరీష్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి,పుట్టా నారాయణ, ఈగ రఘు రామయ్య, పూనుగుంటపాలెం తన్నమాల కోటారెడ్డి, నాగూర్ యాదవ్, వైఎస్ఆర్సిపి స్టేట్ బీసీ సెల్ సెక్రెటరీ మంగమూరు సుబ్రహ్మణ్యం , జాయింట్ సెక్రటరీ పాముల సురేంద్ర, కోట మండలం మైనారిటీ సెల్ ఎస్.కె రేష్మ, నాగూర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

- చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించడం కూటమి లక్ష్యం : ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బాలాజీ కాలనీలోని ఎస్వీసీసీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు విశేష స్పం దన లభించింది. మంగళ వారం జరిగిన ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరై తిరుపతి నియోజకవర్గంలో చదువు కున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించడమే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు రూ.13వేల నుంచి రూ. 20వేల వరకు కనీస వేతనం అభినందనీయమన్నారు. అదేవిధంగా ఉద్యోగంలో ఎంపిక కాని వారికి త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నియోజకవర్గంలో ఎస్వీయూ పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ హబ్ ఏర్పాటు చేశామని అందులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడం నిరం తరంగా జరుగుతుందన్నారు. అర్హులైన ఆసక్తి గల యువతీ యువకులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జాబ్ మేళాకు ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు ఎమ్మెల్యే అందజేశారు. ఇందులో 20 బహుళ జాతీయ సంస్థలు హాజరై 276 మందిని ఎంపిక చేశారు. ఇందులో టిడిపి నేత బులెట్ రమణ, నగర జనసేన పార్టీ అధ్యక్షులు రాజారెడ్డి, రమేష్ నాయుడు, కార్పొరేటర్లు నరసింహా చారి, నరేంద్రనాథ్, వేణుగోపాల్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి లోకనాథనం, కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ నేత మధుబాబు జన్మదిన వేడుకలు



**తిరుపతి, మేజర్న్యూస్:** జనసేన పార్టీ చిత్తూరు ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు జన్మదిన వేడుకలు మంగళవారం తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. మధు బాబు జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఉమ్మడి జిల్లాకు చెందిన జనసేన పార్టీ నాయకులు, బిజెపి టిడిపి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బత్తిన మధుబాబు మొదటినుంచి సామాజిక సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్య క్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. మధుబాబు తాను చిన్ననాటి స్నేహాన్ని ప్రజారాజ్యం పార్టీ నుండి ఇప్పటి వరకు సాగుతున్న రాజకీయ ప్రయాణాన్ని డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ గుర్తు చేసుకున్నారు. సినీ నటులు చిరంజీవి ప్రేమే లక్ష్యం సేవే మార్గం అనే సిద్ధాంతాన్ని పవన్ కళ్యాణ్ ఇవ్వడం నేర్చుకున్న వాడే నిజమైన నాయకుడు అనే సందేహాన్ని ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. మధుబాబు పేదలకు గ్యాస్ సిలిండర్ల పంపిణీ, వరద బాధితులకు అన్నదాన కార్యక్రమాలతో పాటు బట్టల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహిం చారన్నారు. పుట్టినరోజును పురస్కరించుకొని పేదలకు బట్టలు దుప్పట్లను ఎమ్మెల్యే శ్రీని వాసులు, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ చేతు ల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారె ఒడ్డి,, క్రికెట్ విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, బాబ్జి, మునస్వామి, జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మధు బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వైఎస్ఆర్ పార్టీ నాయకులు సుబ్బారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 34 వవార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్బా రెడ్డి ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో కోలుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా వారిని వైఎస్ఆర్ పార్టీ నేతలు పరామర్శించి వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్కాట్ శంకర్, ఉత్తరాజి సర్వణ కుమార్, మున్నా రాయల్, గోరా,పంతులు, పఠాన్ ఫరీద్, శివ కుమార్ యాదవ్, చిందేపల్లి మధుసూదన్ రెడ్డి, పెరుమాల్ చౌదరి, శ్రీవారి సురేష్, ఫజల్, బాలిరెడ్డి, బాలా గౌడ్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లతో మంత్రి సవిత సమీక్ష

## పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లిన చైర్మన్ రుద్రకోటి సదాశివం



**తిరుపతి, మేజర్ న్యూస్:** విజయవాడలోని గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, డైరెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటిపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ తిరుపతిలో నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతిలో నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మాణ అవసరం ప్రాధాన్యతను తెలియజేశారు. అలాగే ఆదరణ-3 పథకాన్ని అమలు చేసి నిరుపేద నాయి బ్రాహ్మణ ఆదుకోవాలని కోరారు. ఈ పథకం అమలుతో రాష్ట్రంలో నాయి బ్రాహ్మణుల జీవితాల్లో వెలుగులు నింపినట్లు అవుతుందన్నారు. అంతే కాకుండా ధన్వంతరి జయంతిని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించడానికి జీవో ఇవ్వాలని, రాష్ట్రంలోని వాయిద్య కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. క్షౌరవృత్తిలోకి కార్పొరేట్ సంస్థల ప్రవేశంతో ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న నిరుపేదల జీవితాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని వివరించారు. క్షౌర వృత్తిలోకి కార్పొరేట్ సంస్థల ప్రవేశాన్ని నియంత్రిస్తూ ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్న నాయి బ్రాహ్మణుల విజ్ఞప్తిని తెలియజేశారు. సామెతల పేరుతో నాయీబ్రాహ్మణుల ఆత్మాభిమానం దెబ్బతినేలా, కించపరిచేలా మాట్లాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు సురవరపు నాగరాజు, మున్నంగి శివ శేషగిరిరావు, మద్దిరాల గంగాధర్, లంక రత్నారావు, ఆదినారాయణ, కడియాల కొండన్న, పాలకవీటి విజయ్ కుమార్, కొలవాలి వేణుగోపాల్, కొర్రుప్రోలు నూకరాజు, కురుగంటి రఘురామయ్య యానాపు యేసు, నిడమానూరు రమేష్ ,పుల్లేటికుర్తి రమేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.



# పేదల కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం

### - ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్

**గంగాధర నెల్లూరు, మేజర్ న్యూస్:** పేదల కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ అన్నారు ఆయన మంగళవారం నాడు పాలసముద్రం మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు అర్జీదారుల సమస్యల ను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తరువాత ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు తరువాత ఇటీవల మరణించిన టిడిపి నాయకుడు గాంధీ కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్ని విధాలు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాళ్లూరి శివ అరుల్ నాదన్, ఇందిరమ్మ శేఖర్ రాజు, హరీష్ యాదవ్, బాలాజీ నాయుడు, రోశయ్య నాయుడు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్.** శ్రీకాళహస్తి పటణంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఆ జగదీష్ శ్రీకాళహస్తి సన్నిధి వీధి హోటల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిశుభ్రత పాటించని హోటల్ లకు నోటీసు లు జారీ చేసి కఠిన చర్యలు తీసుకున్నారు, గణేష్ భవన్ హోటల్ తాత్కాలికంగా వ్యాపారం నిలిపివేయాలని, తెలియజేసి నాణ్యత పాటించి లైసెన్స్ పొందలని నోటీసు జారీ చేశారు. ప్రజలు, భక్తులు యొక్క ఆరోగ్యం పట్ల శుచికరమైన ఆహారం అందించాలని తెలియజేశారు. హోటల్లో ఆకుకూరలు కూరగాయలు తాజాగా తెచ్చుకుని వంటలు చేయవలసిందిగా ఆదేశించారు. ఖచ్చితంగా అయోడైజ్ సాల్ట్ మాత్రమే వాడాలని తెలిపారు.



## తిరుపతిలో ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి రేణిగుంట రోడ్డులోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలో విషాదం చోటుచేసుకుంది. మంగళవారం నెల్లూరు స్టోన్ హౌస్ పేటకు చెందిన విద్యార్థి సాయి చందు (20) హాస్టల్ టెర్రస్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఫీజు కోసం తండ్రికి ఫోన్ చేసిన కొన్ని గంటల్లోనే మృతి చెందాడు. ప్రేమ వ్యవహారం మృతికి కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణులు మంగళవారం ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. కార్పొరేట్ సంస్థలు, ఇతర ప్రాంతాల వారు ఎక్కువగా బార్బర్ షాపులు తెరుస్తుండడంతో సాంప్రదాయ, స్థానిక నాయి బ్రాహ్మణులకు ఉపాధి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘంకు కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. స్థలం కేటాయించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సంఘం నేతలు తెలిపిన సమస్యలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా పనిముట్ల కోసం రుణాలు మంజూరు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా సేవా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారిని గజ మాలతో సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చప్ప, ఉపాధ్యక్షులు వరలక్ష్మీ, సంఘం అధ్యక్షుడు ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.





# మస్తాన్‌రెడ్డిని పరామర్శించిన నెలవల

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని చెంబేడు గ్రామానికి చెందిన చెంబేడు ఆయకట్టు అధ్యక్షులు మరుపూరు మస్తాన్ రెడ్డి ని సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో భాదపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకున్న సమయంలో అయన నివాసనికి విచ్చేసి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, సీనియర్ నాయకులు మదన్ మోహన్ నాయుడు,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున్ రెడ్డి,వేలూరు రమణయ్య,నాగార్జున,సుందర్ రామిరెడ్డి, కాంద్ర రమణయ్య,గుంటపూడి రమణయ్య, రఘురామయ్య, పాలచురు నరేంద్ర యాదవ్,పెళ్లకూరు శ్రీనివాసులు, మల్లు ప్రసాద్, గడ్డం పోల్ రెడ్డి, మల్లు కృష్ణయ్య వేలూరు రమేష్ రెడ్డి, కొప్పల తిరుమల, దక్కిలి సుమన్, చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ పెళ్ళకూరు గోపాలకృష్ణ మరియు తదితరులు ఉన్నారు.



# శాస్త్రీయ విజ్ఞానంపై జెవివి అవగాహన



చెకుముకి పోటీలలో విద్యార్థులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్.** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బి ఎన్ కండ్రిగ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కల్లివెట్టు, నెల వాయి,బియన్ కండ్రిగ అదే విధంగా ఇంగ్లీష్ మీడియం నుంచి ఎస్.వి.ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూలు, విద్యా వికాస్, ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలుకి 8,9,10 తరగతులు విద్యార్థులు హాజరైయ్యారు . ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం, గోవిందప్ప నాయుడు కండ్రిగ ప్రధాన ఉపాధ్యాయులు వై సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమాజంలో మూఢనమ్మకాలు పేరుకుపోయి ఉన్నాయని, వీటిని తరిమి వేయాలంటే కచ్చితంగా విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని, వివిధ రంగాలలో శాస్త్రవేత్తలు చేసిన కృషిని ఆయన పిల్లలకు వివరించారు. తర్వాత జి ఎన్ కండ్రిగ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్వేషణ దృక్పథంతో ముందుకు సాగాలని పిల్లలను కోరారు. అనంతరం మండల స్థాయి చెకుమికి సంబరాలలో విజేతలుగా నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెలవాయి విద్యార్థులు హేమజ,హిందూజ, దేవా అదేవిధంగా విద్యా వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి నిఖిలేష్ గౌతమ్ గురు సాయి ఈనెల 23 వ తేదీ తిరుపతి సైన్స్ సెంటర్లో జరిగే జిల్లా స్థాయి చెకుముకి సంబరాలకు ఎంపికైనట్లుగా జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు చెంగయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య. ఉపాధ్యాయులు షర్మిల, ఆనంద్ పాల్గొన్నారు.



## అక్రమంగా పర్మిషన్ లేకుండా మూగ జంతువులను పరిమిషన్ లేని తుపాకీ తో వేటాడుతున్న వ్యక్తి అరెస్ట్

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** బంగారుపాలెం మండలం కు సంబంధించిన కొదల మడుగు గ్రామపంచాయతీ కి చెందిన బండ్ల దొడ్డి గ్రామంలో నివాసముంటున్న జీ రెడ్డప్ప, వయస్సు 55, సంవత్సరములు తండ్రి లోకరాజ్, ఇతను అక్రమంగా జంతువులను వేటాడు టు కు అక్రమంగా ఏ పర్మిషన్ లేకుండా ఉపయోగిస్తున్న ఎస్ బి ఎం, సింగల్ బేరల్ వెపన్ అక్రమంగా ఎలాంటి పరిమిషన్ లేకుండా జంతువులను వేటాడుతున్నారు సమాచారం తెలియడంతో బండ్ల దొడ్డి ఆ గ్రామం కు వెళ్లి అతని బసివి రెడ్డి మామిడి తోటలో పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ కత్తి శ్రీనివాసులు, ఎస్సై టీ ప్రసాద్, అతన్ని అరెస్ట్ చేసి అతని దగ్గర ఉన్న వెపన్ తీసుకొని బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ నందు అతనిపై కేసు నమోదు చేసి ఈరోజు జైలుకు పంపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ, మల్లప్ప నాయుడు,హెడ్ కానిస్టేబుల్ కిరణ్, మోహన్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలి'

**కుప్పం,మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయించుకోవాలని ఐ– టీడీపీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బాలాజీ పేర్కొన్నారు. కుప్పం మండల పరిధిలోని మటార్లపల్లిలో బుధవారం భవ్య హెల్త్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో యూనివర్సిటీ హెల్త్ స్క్రీనింగ్ టెస్టు నిర్వహించారు. ఒకసారి రక్త పరీక్ష చేసుకుంటే 49 రిపోర్ట్స్ ఇవ్వడం జరుగుతుందని, దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బాలాజీ సూచించారు.



# అభివృద్ధి సంక్షేమం కూటమి పాలనతోనే సాధ్యం

**– తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్**



**ఓజిలి ,మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ పాలనతోనే సాధ్యమని తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన నేటి దినపత్రిక సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యమని ఆయన తెలియజేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమంతోపాటు అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఆయా పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఇది జీర్ణించుకోలేని వైసిపి నాయకులు లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సారథ్యంలో నియోజకవర్గం మండలాలు గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ,సంక్షేమాన్ని అందిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సామాజిక భద్రత పెన్షన్లను పెంచిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వం రూ. 2000 నుండి రూ. 3000 కి పెన్షన్ పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంటే కూటమి ప్రభుత్వం కేవలం 15 రోజుల్లోనే పెన్షన్ ను నాలుగు వేలకు పెంచి ప్రజలకు ఒకటవ తేదీనే గుమ్మం వద్ద అందించింది అన్నారు. అంతేగాక ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ నుంచి పెంచిన పెన్షన్ లను జూలైలో ప్రజలకు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టే అన్నా క్యాంటీలను పునరుద్దరించామని తద్వారా పేద ప్రజల కడుపు నింపుతున్నామన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఉద్దేశంతో దీపావళి నుండి ప్రజలకు మూడు ఉచిత సిలిండర్లు , మహిళలకు ఉచిత బస్సు అందజేయనున్నామన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం పరుగులు పెడుతుందని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## రిపోర్టర్ సాంబశివ ఆచారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

**: రాష్ట్ర ప్రభుత్వ విప్ థామస్**

కార్వేటి నగరం (మేజర్ న్యూస్): కార్వేటినగరం మేజర్ పంచాయతీ బండ్రేవు కాలనీ సమీపం శనివారం రాత్రి ద్విచక్ర వాహనంలో స్థానిక వేణుగోపాలస్వామి ఆలయానికి దర్శనం కోసం ఇంటి నుంచి బయలుదేరి రోడ్డు ప్రమాదంలో రాజ్ టీవీ లో పనిచేస్తున్న సాంబశివ ఆచారి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ పరామర్శించి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అన్ని విధాల ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం గాయపడిన మోహన్ దాస్ కుటుంబాన్ని వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, హేమంత్ రెడ్డి ,చంద్రమౌళి, మాదిరాజు మురళీకృష్ణ, రవికుమార్, రాజా, గోవిందస్వామి, చిరంజీవి ,రవిరాజు ,లక్ష్మణ్ రాజు, ఉమాపతి, ఎంపీడీవో చంద్రమౌళి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## చిత్తూరు కోర్టుకు కుప్పం టీడీపీ నేతలు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు చిత్తూరు కోర్టుకు మంగళవారం హాజరయ్యారు. ప్రతిపక్ష నేత హోదాలో చంద్రబాబు నాయుడు రామకుప్పం మండలం, కొల్లుపల్లిలో పర్యటించినప్పుడు గొడవలు జరిగాయి. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలపై అప్పట్లో కేసును నమోదు అయ్యాయి. ఈ కేసులకు సంబంధించి 30మంది టీడీపీ నేతలు చిత్తూరు కోర్టుకు హాజరయ్యారు.

